VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 02-06-2023 సంపుటి : 04 సంచిక : 241 పేజీలు : 8 వెల : రూ 3-00

# కర్ణాటక మ్యానిఫెస్టో... టీడీపీ కట్, కాపీ, పేస్ట్



కర్నూలు, జూన్ 1 ఎస్ఆర్‌సీపీ మేనిఫెస్టో ప్రజల కష్టాలు, అవసరాల నుంచి పుడితే టీడీపీ మేనిఫెస్టో కర్ణాటకలో పుట్టిందన్నారు ఏపీ సీఎం జగన్. అక్కడ విజయం కోసం రెండు పార్టీలు ఇచ్చిన హామీలతో బిస్మిల్లా బాత్ వండేశారని ఎద్దేవా చేశారు. ఆయనకు తెలిసిన మోసాన్ని మరోసారి తెరపైకి తీసుకొచ్చారని ఆరోపించారు. ఆయన చేసిన ప్రకటనలు చూస్తే మారీచుడు, పూతన కథలు గుర్తుకు వచ్చాయని అన్నారు. కర్నూలు జిల్లా పత్తికొండలో రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం జగన్.. చంద్రబాబుపై సీరయస్ కామెంట్స్? చేశారు. ఇంకా జగన్ ఏమన్నారంటే... వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు, ఉచిత విద్యుత్ ఇస్తే ఆ తీగలపై బట్టలు ఆరబెట్టుకోవచ్చని అన్న చంద్రబాబు, తొలి సంతకంతో రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులను నిలువునా ముంచిన చంద్రబాబు రాజమండ్రిలో ఓ డ్రామా కంపెనీ మాదిరి షో చేశారన్నారు. ఆ డ్రామ పేరు మహానాడు అని పెట్టారు. ఆ డ్రామాలో అక్షరాల 27 సంవత్సరాల క్రితం చంపేసిన మనిషిని కీర్తిస్తూ దండలు వేస్తున్నారని విమర్శించారు. ఆకర్షణీయమైన మేనిఫెస్టో అంటు టీడీపీ అధినేత చంద్రబాబు ఓ ప్రకటన చేశారని... ఈ మాట వింటే చాలా ఆశ్చర్యం కలిగిందన్నారు జగన్. కృష్ణుడిని చంపడానికి అందమైన లేడీ వేషంలో వచ్చిన పూతన కథ గుర్తుకు వచ్చిందని తెలిపారు. అందమైన

## టీడీపీపై జగన్ తీవ్ర వ్యాఖ్యలు

లేడిగా వచ్చిన మారీచుడు గుర్తుకు వచ్చాడన్నారు. సీతమ్మను ఎత్తుకుపోవడానికి గెటప్ మార్చుకొని వచ్చిన రావణుడు గుర్తుకు వచ్చాడని పేర్కొన్నారు. ఈ ముగ్గురు ఆత్మలు కలిసి మన ఏపీలో ఓ మనిషిగా జన్మించాడు ఆయనే నారా చంద్రబాబు నాయడని విమర్శించారు. ఈ చంద్రబాబు కేరెక్టర్ ఏంటంటే.. మేనిఫెస్టో పేరిట ప్రతి ఎన్నికలోనూ వేషం వేస్తారు. మోసం చేస్తారు. ఈయన సత్యం పలకరని, ధర్మానికి కట్టుబడరని. మాటపై నిలబడరని. విలువలు విశ్వసనీయత అసలేవు అన్నారు జగన్. పిల్లనిచ్చిన మామ ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడుస్తారు. ఎన్నికలైపోయిన తర్వాత ప్రజలను పొడుస్తారు. అధికారం కోసం ఎవరినైనా పొడుస్తారు. చంద్రబాబు పొలిటికల్ ఫిలాసఫీ ఏంటంటే... ఎన్నికల ముందు ఆకర్షణీయమైన మేనిఫెస్టో.. తర్వాత ప్రజలను ఎన్నుపోటు పొడవడం అలవాటుగా మారిందని జగన్ విమర్శించారు. మేనిఫెస్టో ఎలా తయారవుతుందా అనేది చంద్రబాబుకు తెలుసా అని ప్రశ్నించారు జగన్. వైసీపీ మేనిఫెస్టో ఓదార్పు యాత్ర వల్ల, పాదయాత్ర వల్ల, ప్రజల ఆకాంక్షలు గుండె చప్పుళ్ల నుంచి పుట్టింది. రైతులు, ప్రాంతాలు, సామాజిక వర్గాల అవసరాల మధ్య, కష్టాలు నడుమ, మట్టి కోసం మేనిఫెస్టో పుట్టింది. చంద్రబాబు మేనిఫెస్టో ఏపీలో పుట్టలేదు. చంద్రబాబు మేనిఫెస్టో కర్ణాటకలో పుట్టింది. అక్కడ బీజేపీ కాంగ్రెస్ తలపడి అక్కడ పార్టీల హామీలతో బిసిబెళ బాత్ వండేశారు చంద్రబాబు అని అన్నారు. బిసిబేళ బాత్ రుచిగా ఉంటుందో లేదో అని ఆలోచించి వైసీపీ పథకాలు కూడా చంద్రబాబు కాపీ కొట్టి మరో పులిహోరా వండేశారు. వైఎస్ పథకాలు కాపీ, జగన్ పథకాలు కాపీ, బీజేపీ పథకాలు కాపీ, కాంగ్రెస్ పథకాలు కాపీ చివరకు చంద్రబాబు బతుకే కాపీ మోసం అన్నారు జగన్. బాబుకు ఒరిజినాలిటీ లేదు పర్సనాలిటీ లేదు, క్యారెక్టర్ లేదు, క్రెడిబిలిటీ లేనే లేదు అన్నారు. పోటీ చేసేందుకు 175 మంది అభ్యర్థులు కూడా లేని పార్టీ. మైదానాల్లో మీటింగ్‌లు పెడితే జనాలు రారని భావించి సందులు గొందులు వెతుక్కునే పార్టీ ఇది. పొత్తుల కోసం ఎంతకైనా దిగజారే పార్టీ ఇది. ఏ గడ్డైనా తినడానికి వెనుకాడని పార్టీ ఇది. విలువలు, విశ్వసనీయత లేని చంద్రబాబు పార్టీ. జనంలో లేని పార్టీకి కావాల్సింది పొత్తులు, ఎత్తులు, జిత్తులు, కుయ్యుక్తులు. ఇదే వీళ్ల పార్టీ ఫిలాసఫీ అని జగన్ తీవ్ర విమర్శలు చేశారు.

1995లో సీఎం అయ్యారు. 30 ఏళ్ల తర్వాత కూడా ఎన్నికలు మళ్లీ వస్తున్నా ఇంకో ఛాన్స్ ఇవ్వండి చేసేస్తా... మరో ఛాన్స్ ఇవ్వండి చేసేస్తా అంటారే తప్పా... సీఎం గా ఉన్నప్పుడు చేసిన మంచి చెప్పులేని వ్యక్తి చంద్రబాబు అన్నారు జగన్. ఈ రాష్ట్రంలో కోటిన్నర ఇళ్ల ముందు నిలబడి ఈ మంచి చేశానని చెప్పలేని ఈ బాబు... సామాజిక వర్గాల ముందు నిలబడి ఈ హామీ నెరవేర్చాను అని చెప్పలేని బాబు... చేసిందల్లా నమ్మిన రైతులను, నమ్మిన మహిళను, నమ్మిన యువతను, నమ్మిన ముసలివాళ్లను అందర్నీ హోల్‌సేల్‌గా మోసం చేశారన్నారు. అప్పులపాలు చేశారు. నట్టేట ముంచారని ధ్వజమెత్తారు.

## రైతులకు భరోసా నిధులు విడుదల



కర్నూలు, జూన్ 1, రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని నమ్మే ప్రభుత్వం తమదని అన్నారు సీఎం జగన్. అందుకే రైతులకు మంచి చేసే రైతు భరోసా కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. కర్నూలు జిల్లా పత్తికొండ నుంచి మంచి కార్యక్రమం చేయబోతున్నామని వివరించారు. 3,900 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేస్తున్నామని ప్రకటించారు. ఎన్నికల వేల మేనిఫెస్టులో చెప్పిన దాని కంటే మిన్నగా... 12500 ఇస్తామని చెప్పాం కానీ... అధికారంలోకి వచ్చాక 13500 ఇస్తున్నామన్నారు. నాలుగేళ్ల ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చాం. కానీ ఐదేళ్ల ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ప్రతి రైతు 54వేల రూపాయలు అందుకున్నారు. ఈ దఫా ఇచ్చే ఈ 7500 కలుపుకుంటే ప్రతి రైతు చేతిలో 61500 నేరుగా జమ చేసినట్టు అవుతుంది. రైతు భరోసా కింద ఏటా మూడు విడతల్లో అందిస్తున్న సాయాన్ని ఈ దఫా 52లక్షల3 వేల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తాం. కేంద్రం ఇచ్చేందుకు ఆలస్యమైనా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన ప్రభుత్వం ముందే ఇస్తోంది. రైతు భరోసా కింద నేరుగా రైతుల ఖాతాల్లోకి 31000 కోట్ల రూపాయలను జమ చేసింది. ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చే విషయంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చాం. ఏ సీజన్‌లో పంటనష్టం జరిగితే ఆ సీజన్ ముగిసేలోపు ఇస్తున్నాం. ఈసారి కూడా అదే పద్దతిలో ఎక్కడా ఆలస్యం లేకుండా మార్చి, ఏప్రిల్, మే నెలలో కురిసిన వర్షాలకు నష్టపోయిన 51 వేల మంది రైతుల ఖాతాల్లోకి 54 కోట్ల రూపాయలు జమ చేస్తున్నాం. 22లక్షల 75 వేల మంది రైతులకు 19,65 కోట్ల రూపాయలు జమ చేశాం. నాలుగేళ్లలోనే వ్యవసాయ రంగంలో రైతులకు అండగా నిలబడుతూ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. రైతులకు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం గొప్ప మార్పు. గత ప్రభుత్వంలో చంద్రబాబుకు ఇలాంటి ఆలోచనైనా తట్టిందా అని ప్రశ్నిస్తున్నాను. అప్పట్లో ఆ ఊసే లేదు. గ్రామ స్థాయిలోనే విత్తనం అమ్మకం నుంచి పంట కొనుగోలు వరకు తోడుగా ఉంటున్నాం. 10వేల 778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశాం. వీటి ఫలితంగా దిగుబడి పెరిగింది. ఇప్పుడు 332 లక్షల టన్నులకు పెరిగింది. ఏ సంవత్సరం చూసిన చంద్రబాబు హయాంలో కరువు ఉండేది. అప్పట్లో 1623 కరవు మండలాలు ప్రకటించారు. ఇప్పుడు మంచి వానలు పడుతున్నాయి. కరవులు లేవు. వలసలు కూడా తగ్గాయి. నాలుగేళ్లలో ఒక్క కరవు మండలం కూడా డిక్లేర్ చేయాల్సిన అవసరం రాలేదు. చంద్రబాబు హయాంలో సన్నా వడ్డీ రుణాలపై నలభై లక్షల అరవై వేల మంది రైతులకు 685 కోట్లు అందిస్తే... నాలుగేళ్లలో 1835 కోట్లు అందించాం. 74 లక్షల మంది రైతులకు మంచి చేశాం.

## తెలుగు రాష్ట్రాల్లో మరో కీలక ప్రాజెక్టుకు పునాది

న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో మరో కీలక ప్రాజెక్టుకు బీజం పడింది. రెండు రాష్ట్రాల అనుసంధానతను మరింత బలోపేతం చేసేందుకు రెండు కొత్త సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్లకు అవసరమైన సర్వేకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది.ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం - విజయవాడ - తెలంగాణలోని శంషాబాద్ మధ్యలో మొదటిది, విశాఖపట్నం - విజయవాడ - కర్నూలు మార్గంలో రెండో రైల్వే లైన్ కోసం సర్వేకు రైల్వే బోర్డు అంగీకారం తెలుపుతూ.. దక్షిణ మధ్య రైల్వేకు లేఖ రాసింది.ఈ మార్గాల్లో సూపర్ ఫాస్ట్ రైల్వే ప్రాజెక్టు



చేపట్టేందుకు అవసరమైన టెక్నికల్ ఫీజిబిలిటీని ఈ సర్వే ద్వారా నిర్ణయిస్తారు. సర్వే అయిన తర్వాత ప్రాజెక్టుపై ముందుడుగు పడనుంది. ఈ రైల్వే లైన్లకు సంబంధించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పలుమార్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విణి వైష్ణవ్‌ను కలిసి, లేఖలు సమర్పించారు. ఈ సూపర్‌ఫాస్ట్ రైల్వేలైన్ ద్వారా తెలుగు రాష్ట్రాలకు చేకూరే లబ్ధి గురించి వివరించారు. ఈ నేపథ్యంలో రైల్వే బోర్డు తాజాగా ఈ రెండు రూట్లలో సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్ల సర్వేకు నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కేంద్రం ఈ నిర్ణయాన్ని వెల్లడించింది.ఈ రెండు రైల్వే లైన్లు కలిసి 942 కిలోమీటర్ల మార్గంలో (గరిష్టంగా 220 ఎంపీహెచ్ వేగంతో ప్రయాణించేలా) రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమైన సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వేను 6 నెలల్లో పూర్తిచేయనున్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న కేంద్రప్రభుత్వం.. అనుసంధాతను మెరుగుపరిచే దిశగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగానే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

## 'వెంటనే ఆయుధాలు అప్పగించండి.. లేదో': అమిత్ షా గట్టి వార్నింగ్




ఇంఫాల్: కొన్నిరోజులుగా మండిపోతున్న ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించింది.ఇప్పటికే ఆ రాష్ట్ర పర్యటనలో ఉన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా శాంతిని నెలకొల్పేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మణిపూర్‌లో చెలరేగిన ఘర్షణలను హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలోని కమిటీ విచారణ జరుపుతుందని వెల్లడించారు. అలాగే ఈ హింసకు సంబంధించిన ఆరు కేసులను కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ దర్యాప్తు చేస్తుందని చెప్పారు. మరోపక్క మిలిటెంట్లకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.'దాదాపు నెలరోజులుగా మణిపూర్‌లో హింసాత్మక ఘటనలుచోటుచేసుకుంటున్నాయి. ఘర్షణల్లో తమవారిని కోల్పోయిన కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నాను. గత మూడు రోజులుగా నేను ఇంఫాల్, మోరె, చురాచాంద్‌పూర్ సహా పలు ప్రాంతాల్లో పర్యటించాను. రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పే దిశగా స్థానిక అధికారులతో మాట్లాడాను. ఈ ఘటనలపై దర్యాప్తు జరిపేందుకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ఓ కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దానిపై త్వరలో ప్రకటన చేస్తాం. అలాగే మణిపూర్ గవర్నర్ నేతృత్వంలో పీస్ కమిటీని ఏర్పాటు చేశాం. ఈ ఘటనల వెనక కుట్రలను గుర్తించేందుకు ఉన్నతస్థాయి సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాం. ఈ దర్యాప్తు పూర్తి తటస్థంగా ఉంటుందని హామీ ఇస్తున్నా. అలాగే మృతుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.10 లక్షల పరిహారాన్ని అందిస్తాయి. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు హోం శాఖకు చెందిన చెందిన ఉన్నతస్థాయి అధికారులు రాష్ట్రంలో పర్యటిస్తారు' అని మంత్రి వెల్లడించారు.అలాగే ఎవరి చెంత అయినా ఆయుధాలు ఉన్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని అమిత్ షాహెచ్చరించారు. 'నకిలీ వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలని పౌరులను అభ్యర్థిస్తున్నాను. ఆయుధాలు కలిగి ఉన్నవారు వెంటనే వాటిని పోలీసులకు అప్పగించాలి. రేపటి నుంచి కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఎవరివద్ద అయినా ఆయుధాలు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవు' అని చెప్పారు.మణిపూర్ గత కొన్ని రోజులుగా హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. ఎస్టీ హోదా కోసం మెయిటీలు చేసిన డిమాండ్‌కు మణిపూర్ వ్యాలీ ప్రాంతానికి చెందిన చట్టసభ్యుల నుంచి మద్దతు లభించింది. దీంతో గిరిజన ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇది ఘర్షణకు దారితీసింది. మణిపూర్ జనాభాలో 53 శాతం మంది మెయిటీ వర్గానికి చెందినవారే. మణిపూర్ వ్యాలీలో వారి ప్రాబల్యం ఎక్కువ. బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వస్తోన్న అక్రమ వలసదారులతో తాము సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్టీ హోదా విషయంలో మెయిటీలు, గిరిజనులకు మధ్య జరిగిన ఘర్షణల్లో పదుల సంఖ్యలో మరణాలు నమోదయ్యాయి. అలాగే ఆయుధాలతో తిరుగుతున్న పదుల సంఖ్యలో మిలిటెంట్లను భద్రతా బలగాలు కాల్చిచంపినట్లు ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రకటించారు.మణిపూర్ ఘర్షణల నేపథ్యంలో పోలీసు విభాగంలో భారీ మార్పుచోటుచేసుకుంది. త్రిపుర క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి రాజీవ్ సింగ్‌ను కేంద్రం మణిపూర్ డీజీపీగా నియమించింది. ప్రస్తుతం ఆ స్థానంలో ఉన్న పి. దౌంగెల్‌ను హోంశాఖకు బదిలీ చేసింది. రాజీవ్ సింగ్.. గతంలో సీఆర్‌పీఎఫ్ ఐజీగా పనిచేశారు. హింసాత్మక ఘటనల నేపథ్యంలో మే 29న ఆయన్ను ఈ రాష్ట్రానికి ప్రత్యేక అధికారిగా నియమించింది. తాజాగా డీజీపీగా బాధ్యతలు అప్పగించింది.

## కర్రసాము చేస్తూ కిందపడిన వైకాపా ఎమ్మెల్యే

కడప: వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరులో వైకాపా ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి కర్ర సాము చేస్తూ కిందపడ్డారు. ర్యాలీలో కర్రసాము చేస్తున్న క్రమంలో కర్ర కాలికి తగిలి ఎమ్మెల్యే కిందపడిపోయారు.వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ రావడంతో వైకాపా ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ యార్డు నుంచి 108 కలశాలతో శివాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.



## భాజపా అధిష్ఠానంతో పవన్ చర్చలు జరిపారు: సుజనా చౌదరి



విజయవాడ: ఈ తొమ్మిదేళ్లలో నవభారత్ ఆవిష్కృతమైందని భాజపా నేత, కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి అన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుతో కలిసి మోదీ పాలనపై కరపత్రాలను విజయవాడలో ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ "ఏపీ విభజన చట్టంలోని అనేక అంశాలను మోదీ అమలు చేశారు. రాష్ట్రానికి ఎయిమ్స్, విద్యా సంస్థలు, జాతీయ రహదారులు ఇచ్చారు. రాష్ట్రంలో అసమర్థ పాలన వల్ల పూర్తిస్థాయిలో అభివృద్ధి జరగలేదు. ప్రాజెక్టుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం స్థలం కూడా ఇవ్వట్లేదు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది. రాజధాని అమరావతిని అభివృద్ధి చేయకుండా సీఎం జగన్ నాశనం చేశారు.మోదీ నిధులిచ్చినా 3 రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రగతిని ఆపేశారు. పొత్తులపై మా పార్టీ అధిష్ఠానంతో పవన్ కల్యాణ్ చర్చలు జరిపారు. భాజపా-జనసేన పార్టీలు పొత్తుతోనే ముందుకు సాగుతున్నాయి. అధిష్ఠానం ఏం చెబితే మేం అలాగే ముందుకెళ్తాం. ఈశాన్య రాష్ట్రాలతో పోల్చితే ఏపీకి కేంద్రం ఎక్కువ సాయం చేసింది. ఈ విషయంపై ఎవరు చర్చకు వచ్చిన నేను సిద్ధంగా ఉన్నా" అని సుజనా చౌదరి అన్నారు.భాజపా అధిష్ఠానంతో పవన్ చర్చలు జరిపారు: సుజనా చౌదరివిజయవాడ: ఈ తొమ్మిదేళ్లలో నవభారత్ ఆవిష్కృతమైందని భాజపా నేత, కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి అన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుతో కలిసి మోదీ పాలనపై కరపత్రాలను విజయవాడలో ఆయన విడుదల చేశారు.

# సంపాదకీయం

శుక్రవారం 02-06-2023

## చైనాకు చెక్ పెట్టే దిశగా అడుగులు

ప్రధాని నరేంద్ర మోడీ చేసే ప్రతి అంతర్జాతీయ పర్యటన ఆయనకు విశేషమైన కీర్తిని కట్టబెడుతుందనే అభిప్రాయం కలగడం కొత్త విషయం కాదు. అయితే ఆ కీర్తి భారత దేశం ముందడుగుకు తోడ్పడుతున్నదా, కేవలం పరస్పర మర్యాదపూర్వకమైన ప్రశంసల వద్దనే ఆగిపోతున్నదా? ఈ ప్రశ్నకు రెండోదే వాస్తవమనే సమాధానాన్ని గట్టిగా చెప్పుకోవచ్చు. జపాన్‌లోని హిరోషిమాలో మూడు రోజుల పాటు జరిగిన జి7 బృంద దేశాల శిఖరాగ్ర సమావేశానికి అతిథిగా మోడీ హాజరయ్యారు. వనిలో వనిగా ఆస్ట్రేలియా, పాపువాన్యూగినియాలో కూడా పర్యటించారు. ఆస్ట్రేలియాలో అక్కడి ప్రవాస భారతీయుల సభకు హాజరైనప్పుడు ఆ దేశ ప్రధాని ఆంథోనీ అల్బానీస్, ప్రధాని మోడీని బాస్ అంటూ పైకెత్తారు. అలాగే హిరోషిమాలో మోడీని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రశంసల్లో ముంచెత్తారు. అమెరికన్ భారతీయులలో విశేష ప్రాచుర్యం గల నాయకుడని ఆకాశానికి ఎగరేశారు. పసిఫిక్ ద్వీప దేశం పాపువాన్యూగినియాను ప్రధాని మోడీ సందర్శించారు. ఆ దేశ అధ్యక్షుడు జేమ్స్ మరపే అయితే గౌరవ సూచకంగా మోడీ పాదాలనే తాకారు. అణుబాంబు విలయానికి గురైన హిరోషిమాలో జి 7 సమావేశాల భేటీ జరగడం ఆ బృంద దేశాల శాంతి ప్రియత్వానికి తిరుగులేని సంకేతమని చెప్పుకొంటున్నారు. అయితే కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, అమెరికాలతో కూడిన జి7 లక్షం ప్రపంచంలో శాంతి స్థాపనే అని అనుకోలేము. ప్రధాని మోడీ లడఖ్‌లో చైనా దురాక్రమణ దాడిని, ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రస్తావించి ప్రభావవంతమైన అంతర్జాతీయ వ్యవస్థలు లేకపోడాన్ని గట్టిగా ఎత్తి చూపారు. ఐక్యరాజ్య సమితి చేతగానితనాన్ని ఎండగట్టారు. అయితే ఆ సంస్థను తన జేబులోని బొమ్మగా చేసుకొని ఏకైక అగ్ర రాజ్యంగా ఇష్టావిలాస రాజకీయం నడిపిస్తున్న అమెరికా ముందే ఈ ప్రస్తావన చేయడం వల్ల ప్రయోజనం శూన్యమేననేది సుస్పష్టం. సోమవారం నాడు పోర్టు మోర్స్‌బైలో పసిఫిక్ దీవుల సహకార వేదిక (ఎఫ్‌ఐపిఐసి) సమావేశాలు జరిగాయి. ఇండో పసిఫిక్ జలాల్లో ఆధిపత్యం కోసం చైనా ఆరాటం, దానిని నిరోధించడం కోసం అమెరికా వ్యూహ రచన నేపథ్యంలో ఈ సమావేశాలకు విశేష ప్రాధాన్యం వుంది. చైనాతో సుదీర్ఘమైన సరిహద్దు కలిగిన భారత్‌ను క్వాడ్‌లో చేర్చుకోడం ద్వారా న్యూఢిల్లీని బీజింగ్‌కు ప్రతికూల దిశలో నిలబెట్టి తన పబ్బం గడుపుకోవాలని అమెరికా వేసిన ఎత్తుగడ తెలిసిందే. పసిఫిక్ దీవుల శిఖరాగ్ర సమావేశం సందర్భంగా పాపువాన్యూగినియాతో అమెరికా కుదుర్చుకొన్న రక్షణ ఒప్పందం ఆ ద్వీప దేశాన్ని చైనాపై ఎక్కుపెట్టడం కోసం ఉద్దేశించిందే. ఒప్పందంపై సంతకాలు జరిగిన తర్వాత పాపువాన్యూగినియా ప్రధాని మరపే చేసిన ప్రకటన గమనించదగినది. అమెరికా, చైనా ఆధిపత్య పోరుతో తమకు సంబంధం లేదని తాము ఎటువైపు వుండబోమని ఆయన స్పష్టం చేశారు. మొత్తం పసిఫిక్ దీవులన్నింటిదీ ఇదే అభిప్రాయమని ఆయన వివరించారు. అయితే పాపువాన్యూగినియాతో అమెరికా సాగర గర్భ ఒప్పందాన్ని కూడా కుదుర్చుకొన్నది. అక్రమ చేపల వేట, మాదక ద్రవ్యాల స్మగ్లింగ్‌లను అరికట్టే విషయంలో పాపువాన్యూగినియాకు అమెరికా తీర రక్షక దళాలు తోడుగా వుండడానికి ఉద్దేశించిన ఒప్పందం ఇది. చైనాతో తమకు మంచి సంబంధాలే వున్నాయని, తాము చైనాకు ముఖ్యమైన వాణిజ్య భాగస్వాములమని కూడా మరపే ప్రకటించారు. అంతకు ముందు ఈ ఒప్పందాల పట్ల స్థానికులు నిరసన ప్రదర్శనలు చేశారు. పాపువాన్యూగినియా మాదిరి మరో పసిఫిక్ ద్వీప దేశం సోలోమన్ ఐల్యాండ్స్ గత ఏడాది చైనాతో ఇదే మాదిరి రక్షణ ఒప్పందం కుదుర్చుకొన్నది. అమెరికాకు గాని, జి 7లోని ఇతర దేశాలకు గాని శాంతి స్థాపన మీద దృష్టి వుంటే అన్ని వివాదాస్పద అంశాలపైనా చైనాతో, రష్యాతో చర్చలు జరపవచ్చు. అందుకు భిన్నంగా యుద్ధానికి దారి తీసే వైరుధ్యాన్ని అవి పెంచి పోషిస్తున్నాయి. 2014లో జి8 బృందం నుంచి రష్యాను బహిష్కరించాయి. రష్యా ప్రమేయం లేకుండా అణు నిరాయుధీకరణ ఎలా సాధ్యమవుతుంది? ఒంటి చేత్తో చప్పట్లు కొట్టగలమా? చైనా జి7లో తనకు సంబంధించిన అంశాలపై మాట్లాడడం పట్ల నిరసన వ్యక్తం చేసింది. తమ దేశంలోని జపాన్ రాయబారిని పిలిపించి ఆ నిరసనను తెలియజేసింది. చైనా అధికార పత్రిక గ్లోబల్ టైమ్స్ హిరోషిమాలో జరిగిన జి7 భేటీని చైనా వ్యతిరేక కార్యశాల అని వర్ణించింది.

# పండుగలా పింఛన్ల పంపిణీ....!

తెల్లవారుజాము నుంచే లబ్ధిదారుల ఇళ్ల వద్ద సందడి.....!





కుక్కునూరు వి.విశ్వనాథ్ సాంఘిక సంక్షేమం పట్ల సమర్ధత మరియు నిబద్ధతను ప్రదర్శించడంలో విశేషమైన ప్రదర్శనగా కుక్కునూరు క్లస్టర్‌లోని 21వ నెంబరు గృహసారథి మల్లేలా విజయ లక్ష్మి ఈరోజు అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఒక ముఖ్యమైన మైలురాయిని గుర్తించింది, ఇక్కడ రాజకీయ అనుబంధాలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను పొందేందుకు అర్హత మరియు చేరికలే ప్రాథమిక ప్రమాణాలు అనీ అన్నారు. పౌరుల జీవితాలను ఉద్ధరించడానికి ప్రభుత్వం చూపుతున్న అచంచలమైన అంకితభావానికి లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆమె ఉద్ఘాటించారు. కుక్కునూరు మరియు వెలుపల ఉన్న ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడం ద్వారా అర్హులైన వ్యక్తులందరికీ సహాయాన్ని అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందనీ, రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండగా ఉండాలని, ప్రజాసంఘాలు ఆయనకు అనుకూలంగా ఓట్లు వేయాలని మల్లేలా విజయ లక్ష్మి కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరో సారి అధికారంలోకి వస్తే వారి సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తారని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వానికి మరియు మునుపటి తెలుగుదేశం పరిపాలనకు మధ్య ఉన్న పూర్తి వైరుధ్యాన్ని ఎత్తి చూపారు, ఇక్కడ సీనియర్ సిటిజన్లు తమ పెన్షన్‌లను స్వీకరించడానికి 20 రోజుల వరకు సుదీర్ఘమైన అధికార ప్రక్రియలను భరించవలసి వచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం తీసుకొచ్చిన సానుకూల మార్పులకు కృతజ్ఞతలు తెలుపుతూ, పింఛను పంపిణీ ప్రక్రియను ఇబ్బంది లేకుండా చేసే వాలంటీర్ల ప్రయత్నాలను మరొకసారి గుర్తుచేశారు. ఈ అంకితమైన వాలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించడం ద్వారా ఉదయం 6 గంటలకు వారి రోజును ప్రారంభిస్తారు, వారికి "శుభోదయం" శుభాకాంక్షలు తెలుపుతారు మరియు అర్హులైన లబ్ధిదారులందరికీ వెంటనే వారి పెన్షన్‌లు అందేలా చూస్తున్నారని చెప్పారు. పౌరులు తమ అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం యొక్క చురుకైన విధానాన్ని ప్రశంసించారు. విజయవంతమైన పెన్షన్ పంపిణీ సమాజంలోని అట్టడుగు వర్గాలను ఉద్ధరించడానికి మరియు మరింత కలుపుకొని మరియు ఆంధ్రప్రదేశ్‌ను రూపొందించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యొక్క నిబద్ధతను మరింత బలపడుతుంది అనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కన్వీనర్ మల్లేలా చంటి నాయుడు, గృహసరథులు పయ్యావుల నతీష్, మన్యం కోటేశ్వరావు, వలంటీర్స్ వెట్టీ వినిత ,వెట్టి వెంకటేష్, ఎన్ రజినీ తదితరులు పాల్గొన్నారు..

# వైయస్సార్ రైతు భరోసా కింద 2,19,791 మంది రైతులకు రు. 120.97 కోట్లు నేరుగా జమ.

ఇన్పుట్ సబ్సిడీ కింద 10,434 మంది రైతులకు 10,22,44,548 రూపాయలు జమ

జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.



నంద్యాల. వైఎస్సార్ రైతుభరోసా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలివిడత పెట్టుబడి సాయం కింద 2,19,791 మంది రైతులకు రు. 120.97 కోట్లు నేరుగా జమ చేశామని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ వెల్లడించారు. గురువారం కర్నూలు జిల్లా పత్తికొండ బహిరంగ వేదిక నుంచి వరుసగా 5వ ఏడాది మొదటి విడతగా వైయస్సార్ రైతు భరోసా పిఎం కిసాన్ మరియు మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ కింద ఈ ఏడాది తొలివిడతగా 52.31 లక్షలమందికి రూ. 3,934.25 కోట్ల రూపాయలను కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. కలెక్టరేట్లోని వైయస్సార్ సెంటినరీ హాల్లో వర్చువల్ విధానాన్ని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సామూన్ మాట్లాడుతూ వైయస్సార్ రైతుభరోసా తొలివిడత పెట్టుబడి సాయం కింద 2,19,791 మంది రైతులకు రు. 120.97 కోట్లు నేరుగా జమ చేశామన్నారు. అలాగే మార్చి, ఏప్రిల్, మే మాసాల్లో కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ కింద 10,434 మంది రైతులకు 10,22,44,548 రూపాయలు జమ చేసామని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 45,607 మంది రైతులకు రు. 25.08 కోట్లు, బనగానపల్లిలో 42,005 మందికి రు23.11 కోట్లు, డోన్ లో 36,429 మందికి రు. 20.04 కోట్లు, నందికొట్కూర్ లో 29,543 మందికి రూ. 16.24 కోట్లు, నంద్యాలలో 24,527 మందికి రు13.50 కోట్లు, పాణ్యంలో 14,456 మందికి రు




7.95 కోట్లు, శ్రీశైలంలో 27,224 మందికి రు 15.02 కోట్లు, వెరసి మొత్తం 2,19,791 మంది రైతులకు రు. 120.97 కోట్ల రైతు భరోసా మొత్తాలను నేరుగా జమ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పంట ఉత్పాదకత కోసం నాణ్యమైన వనరులను, సేవలను సకాలంలో సమకూర్చుకొని అవసరమైన పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో వైయస్సార్ రైతు భరోసా మొత్తాలను రైతులకు అందిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కౌలు దారు రైతులకు కూడా ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని ఆయన తెలిపారు. భూముల పరిమాణంతో సంబంధం లేకుండా సమిష్టిగా సాగుభూమి కలిగి ఉన్న యజమాని రైతు కుటుంబాలకు సంవత్సరానికి 13,500 రూపాయల ప్రకారం ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తదితరుల చేతుల మీదుగా రైతులకు వైఎస్సార్ రైతుభరోసా చెక్కును అందచేశారు. అనంతరం వైఎస్ఆర్ సెంటినరీ ఆవరణలో ఏర్పాటు చేసిన వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాల స్టాళ్లను కలెక్టర్ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ప్రజల వద్దనే వైద్యం

వెలుగోడు : వెలుగోడు రెండవ సచివాలయం పరిధిలో మంచానికి పరిమితమైన వ్యక్తికి వైద్యం చేస్తున్న డాక్టర్ కృష్ణమూర్తి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెలుగోడు. పీహెచ్సీ డాక్టర్ కృష్ణమూర్తి సూచించారు. ఆయన గురువారం మాట్లాడుతూ రెండవ సచివాలయము పరిధిలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు గ్రామంలో వివిధ దీర్ఘ కాలిక రోగాలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మంచానికి పరిమితమైన గౌడ మొహమ్మద్ ఇంటి వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మధుసూదన్ రెడ్డి సిహెచ్ఓ బి. సౌందర్య ,ఏఎన్ఎం ఎస్. స్వాతి ఆశ వర్కర్లు నసీరునిషా, షకీరా పాల్గొన్నారు.

## చిట్టమూరు మండలనీ లో కన్వర్షన్ భూములు పరిశీలిస్తున్న ఆర్ డి ఓ ఎం కిరణ్ కుమార్





చిట్టమూరు, ) తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం నిప్పుల కొలిమిలో పర్యటించిన గూడూరు డివిజనల్ అధికారి చిట్టమూరు మండలంలో పర్యటించిన గూడూరు డివిజనల్ అధికారి కిరణ్ కుమార్ఎండైనా వానైనా నాకు అంతా ఒకటే భగభగ మండుటెండలో చిటమూరు మండలంలో కన్వర్షన్ భూములు పరిశీలించిన ఆర్డిఓ ఎం కిరణ్ కుమార్డివిజనల్ అధికారి వెంట తాసిల్దార్ శ్రీనివాసులు, రీ సర్వే డిటి నిరంజన్ వీఆర్వో యాదవయ్య సర్వేయర్ కోటయ్య పాల్గొన్నారు

## నాకు నా బండికి ఎదురయ్యలేదు అంటున్న ఇసుక మాఫియా బాబులు







చిట్టమూరు ) తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం చిత్తమూరు మండలం లో ఎలాంటి పర్మిషన్ లేకుండా తోలుతున్న ఇసుక ట్రాక్టర్ను అదుపులోకి తీసుకున్న చిటమూరు పోలీసులుఓ ఎలక్ట్రానిక్ రిపోర్టర్ ఇచ్చిన సమాచారంతో ఇసుక ట్రాక్టర్ అదుపులోకి తీసుకున్న చిట్టమూరు పోలీసులు

# రెండు బైకులు ఢీ..ఒకరు మృతి



/ మహానంది:-రెండు బైకులు ఢీ కొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది ఈ ఘటన మహానంది మండలం, గోపవరం గ్రామంలోని పెట్రోల్ బంక్ ఎదురుగా ఘటన జరిగినట్లు సమాచారం. మృతుడు మండలంలోని నందిపల్లే గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు, అదేవిధంగా విషమంగా ఉన్న వ్యక్తి ఆర్ఎన్ గాజులపల్లి వ్యక్తిగా గుర్తించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి

కోటతిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరుపతి జిల్లా, కోట మండలం, అల్లంపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి సోదరుడు పేర్నాటి రామలింగారెడ్డి ఏకైక కుమారుడు కౌశిక్ - మనస్విని వివాహానికి మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరయ్యారు. ×మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీర్వదించి, జీవితాంతం సుఖ సంతోషాలతో గడపాలని దీవించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# అవసరమైతే ఇండిపెండెంట్ గా పోటీ



విజయవాడ, జూన్ 1, టీడీపీ ఎంపీ కేశినేని నాని మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈసారి ఇండిపెండెంట్ గా గెలుస్తానేమో? అంటూ మనసులో మాట బయటపెట్టారు. ఏ పిట్టల దొరకు టికెట్ ఇచ్చినా తనకు ఇబ్బంది లేదన్నారు.టీడీపీలో ఎంపీ కేశినేని నాని వ్యవహారం పార్టీ అధిష్ఠానానికి తలనొప్పిగా మారింది. ఒకవైపు వైసీపీ, టీడీపీ మధ్య పెద్ద యుద్ధమే జరుగుతుంటే... కేశినేని నాని వైసీపీ ఎమ్మెల్యేలపై ప్రశంసలు కురిపిస్తున్నారు. దీంతో అటు అధిష్ఠానం, ఇటు పార్టీ కేడర్ కేశినేని తీరుపై మింగుడు పడడంలేదు. కేశినేని బ్రదర్స్ మధ్య తలెత్తిన విబేధాలు పార్టీకి తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయంటున్నారు కొందరు నేతలు. తాజాగా ఎంపీ కేశినేని నాని చేసిన వ్యాఖ్యలు మరోసారి కలకలం రేపుతున్నాయి. వైసీపీ ప్రజాప్రతినిధులు బాగా పనిచేస్తారని, సమస్యలు ఏవైనా వెంటనే పరిష్కారం చూపుతారంటూ ఎంపీ కేశినేని నాని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అవసరమైతే ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని సంకేతాలు ఇస్తున్నారు. రేపు ఏ పిట్టల దొరకు టికెట్ వచ్చినా నాకు ఇబ్బంది లేదన్నారు. ప్రజలు కోరుకుంటే ఇండిపెండెంట్ గా గెలుస్తానేమో? అన్నారు.ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, ఆ తర్వాత అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలని ఎంపీ కేశినేని నాని అన్నారు. ప్రజల కోసం ఒక పార్టీ ఎంపీ, మరో పార్టీ ఎమ్మెల్యే కలిసి పనిచేస్తే తప్పేంటని ప్రశ్నించారు. ఇది తన అభిప్రాయం అన్నారు. దీనిని ఇతర రాజకీయ పార్టీలు, వ్యక్తులు ఎలా తీసుకున్నా తనకేం భయంలేదన్నారు. ఈ పార్టీ టికెట్ ఇస్తుందా? మళ్లీ ఎంపీ అవుతానా? అనే భయం తనకు లేదన్నారు. పదేళ్లలో తాను చేసిన అభివృద్ధి పనులు దేశంలో ఇంకెవరైనా చేశారో చూపండన్నారు. విజయవాడ అభివృద్ధికి దిల్లీ స్థాయిలో ఏదైనా చేయించగలన్నారు. పార్టీ ఐడియాలజీ కోసం పోరాడాలి కానీ, పిచ్చి గోల ఏంటని అసహనం వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు కాదు వేదికలు మాత్రమేన్న కేశినేని నాని, మాకు చంద్రబాబు నాయకుడు, వాళ్లకు జగన్ నాయకుడు అని స్పష్టం చేశారు. జగన్, చంద్రబాబు విరోధంగా ఉన్నారు తప్ప మిగతా వాళ్లెవరూ విరోధులు కాదన్నారు. తాను ప్రజల అభివృద్ధి కోసమే పనిచేస్తానని చెప్పారు.మరోవైపు కేశినేని నానిపై వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ప్రశంసలు కురిపించారు. ఎంపీ కేశినేని నానితో కలిసి పనిచేస్తామన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు తర్వాత కేవలం అభివృద్ధి మాత్రమే నాని నినాదం అన్నారు. తనది అదే అభిప్రాయమన్నారు. పార్టీలు వేరైనా అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్నారు. ఎంపీ కేశినేని నాని మైలవరం కోసం రూ.3 కోట్ల నిధులు ఇచ్చారని వసంత కృష్ణ ప్రసాద్ గుర్తుచేశారు. కేశినేని తాత, మా నాన్న పార్టీలు వేరైనా అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. పార్టీల గురించి వ్యక్తిగత విభేదాలు పెట్టుకోకూడదన్నారు. ఇటీవల సుజనా చౌదరిని కూడా నిధులు అడిగానన్నారు. కొండపల్లి ఎన్నికల్లో ఇరువురం మా పార్టీల కోసం గట్టిగా పనిచేశామన్నారు వసంత కృష్ణ ప్రసాద్.విజయవాడ ఎంపీ కేశినేని నాని వ్యాఖ్యలు ఇటీవల టీడీపీలో కలకలం రేపాయి. ఇన్నాళ్లు అసంతృప్తితో ఉన్నా ఎప్పుడూ పార్టీపై కామెంట్స్ చేయని ఆయన.. ఏకంగా వైసీపీ ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. అభివృద్ధి కోసం వైసీపీతో కలిసి పనిచేస్తానని అనడంతో టీడీపీ నేతలు ఇరుకున పడ్డారు. నందిగామలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ కేశినేని నాని, స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ బాగా పనిచేస్తున్నారని ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ప్రశంసలు కురిపించారు. ఎమ్మెల్యే జగన్మోహన్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషిచేస్తు?న్నారన్నారు. టీడీపీ, వైసీపీ సిద్ధాంతాలు వేరైనా అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని చెప్పుకొచ్చారు.

## రామాపురంలో ఉదిక్తత..పోలీసు పికెట్ ఏర్పాటు

బాపట్ల బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామాపురంలో ఉద్రికత్త నెలకొంది. .ఇటీవల రామాపురం.. కటారివారి పాలెం గ్రామల మధ్య ఘర్షణ వాతావారం నెలకొనడంతో ఏటువంటి ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును నిర్వహించారు. రామాపురంలో క్షుద్రపూజలు చేస్తున్నాడని ఓ వ్యక్తిని గ్రామస్తులు నిలదీశారు. దింతో ఆ వర్గానికి చెందిన 85 కుటుంబాలు కటారివారిపాలెం తీరప్రాంతానికి వలస వేళ్ళాయి. వలస వేళ్ళిన కుటుంబాలతో రామాపురం గ్రామస్దులతో మత్స్యకార పెద్దలు అధికారులు చర్చలు జరిపి ఇరువర్గాల మధ్య సంధి కుదిర్చారు. అయితే ఏమి జరిగిందో ఏమో కాని బుధవారం మళ్లి రామాపురంలోని ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. ఘర్షణను నిలవరింవేందుకు వేళ్ళిన పోలీసుల పై రాళ్ళదాడి చేశారు. ఈ దాడిలో పలువురు పోలీసులకు తలలు పగిలి తీవ్రరక్తగాయాలు అయ్యాయి. గత కొంత కొలంగా మత్స్యకార గ్రామల మద్య ఘర్షణ వాతావారణం నెలకొనడంతో పోలీసులు పికెటింగ్ ను నిర్వహిస్తున్నారు.

## ఉపాధీ కూలీల నిరసన

ఏలూరు పెదవేగి మండలం కొప్పాక గ్రామం లో 6వారాలుగా కరువు పనులు చేస్తున్నా కూలి డబ్బులు ఇవ్వడం లేదని మేము ఏమిటిని బ్రతకాలని సుమారు 200 మంది కరువు పనులు కూలీలు స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఉదయం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఇంతవరకు కొత్త పనులకు ప్రతిపాదనలు లేవని చేసే పనులకు వేసే మాస్టర్ లకు పొంతన లేదని ఎన్ ఆర్ ఈ జీ ఎస్ సిబ్బంది పై కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలో బాధ్యత లేని ఉపాధి హామీ పనుల అధికారులు పనిచేయడం మా ఖర్మ అని కొప్పాక సర్పంచ్ భాస్కర్ దీక్షిత్ ఆవేదన వ్యక్తం చేశారు.ఆరు నెలలుగా గ్రామం లో కరువు పనుల కూలీలు ఎదుర్కొంటున్న దుస్థితి పై మండల .జిల్లా స్థాయి అధికారులకు మొఱ్ఱ పెట్టుకున్నా వారిముందు శంఖం ఊదినట్టుగా అధికారులేవరూ పట్టించు కున్న వారే లేరని అన్నారు.గ్రామ పంచాయతీ లో కరువు పనులు జరుగుతున్న తీరు దిక్కూ దివానం లేని విధం గా ఉ ందని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటె కేవలం లక్ష రూపాయల బిల్లు చేయాలన్నా 5 నుండి 10 వేలు మామూళ్ళు తీసుకుని చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయని సమాచారం.మరి ఎక్కువ మొత్తాల బిల్లాలకు పర్సెంటేజ్ ఇంకెంత వసూలు చేస్తున్నారో ననే అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అంటున్నాయి

## ఘోర రోడ్డు ప్రమాదం లో ముగ్గురు దుర్మరణం

తిరుపతి ఆర్టీసి బస్సు ను కారు ఢీ కొన్న ఘటనలో ముగ్గురు మృతి చెందగా మరో ఇరువురి పరిస్థితి విషమంగా వుంది. తిరుపతి -శ్రీకాళహస్తి ప్రధాన రహదారిలో ఏర్పేడు మండలం మేర్లపాక చెరువు వద్ద ఘటన జరిగింది. మృతుల్లో భార్యాభర్తతో పాటు చిన్నారి పాప వున్నారు. తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా దంతాల పల్లె కు చెందిన కుటుంబం గా గుర్తించారు. క్షతగాత్రులను తిరుపతి రుయా ఆసుపత్రి కి తరలించారు. సంఘటన స్థలానికి ఏర్పేడు సిఐ శ్రీహరి సిబ్బందితో చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# పోకిరీల ఆట కట్టిస్తున్న దిశ యాప్




రాజమండ్రి, జూన్ 1,రైలు ప్రయాణంలో ఉన్న యువతిని ఓ పోకిరి వేధించాడు, మరో ఘటనలో లోన్ యాప్‌లో అప్పు తీసుకోకపోయినా డబ్బు కట్టాలని వేధింపులు మొదలయ్యాయి. రెండు ఘటనల్లో బాధిత మహిళలు దిశ యాప్‌ను ఆశ్రయించడంతో పోలీసులు వారి ఆట కట్టించారు.అత్యవసర పరిస్థితుల్లో లోన్ యాప్ ద్వారా నగదు తీసుకోవాలని భావించిన ఓ మహిళకు చేదు అనుభవం ఎదురైంది. ఆన్‌లైన్‌లో కనిపించిన రూపీ పే యాప్ ను డౌన్లోడ్ చేసింది. నిర్వాహకుల నుంచి ఒక్క రుపాయి అప్పు తీసుకోకపోయినా వారు ఆ మహిళకు నరకం చూపించడం మొదలుపెట్టారు.లో డబ్బులు వేయకుండానే డబ్బు కట్టాలని మహిళను వేధింపులకు గురి చేస్తున్నారు. ఈ ఘటన తూర్పుగోదావరి జిల్లా బొమ్మూరు పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది.బొమ్మూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముండే కనకదుర్గ అనే మహిళ నగదు అవసరమై రూపీ పే యాప్ ను డౌన్లోడ్ చేసింది. ఆన్ లైన్ లోన్ యాప్ లో తన ఆధార్ కార్డ్, పాన్ కార్డు లను అప్లోడ్ చేసింది. రూపీ పే యాప్ నుండి నగదు వస్తుందనుకంటే వేధింపులు మొదలయ్యాయి.లోన్ యాప్ నుండి తనకు ఎలాంటి డబ్బులు రాలేదని కనకదుర్గ చెప్పినా నిర్వాహకులు పట్టించుకోలేదు. నెలాఖరుకు డబ్బులు కట్టకపోతే పరువు తీస్తామని బెదిరించారు. దీంతో బాధితురాలు దిశ కు కాల్ చేసి సమాచారం ఇచ్చింది.రూపీ పే యాప్ లో ఎలాంటి రుణం తీసుకోపోయినా తనను వేధింపులకు గురిచేస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు కనకదుర్గ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు ఇచ్చిన వివరాల మేరకు బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. లోన్ యాప్ మోసాల పట్ల ప్రజలు, ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని దిశ పోలీసులు సూచించారు.రైల్లో ప్రయాణిస్తున్న యువతితో అసభ్యంగా ప్రవర్తించిన యువకుడిని అనంతపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నుంచి మైసూరు వెళుతున్న యువతిని అదే కోచ్‌లో ప్రయాణించిన యువకుడు అసభ్యంగా ప్రవర్తించడం మొదలు పెట్టాడు. అతని చేష్టలతో విసిగిపోయిన యువతి దిశ కు కాల్ చేసి సహాయం కోరింది. బెంగుళూరుకు చెందిన యువతి ఫిర్యాదుతో అనంతపురం పోలీసులు అలెర్ట్ అయ్యారు.కాచిగూడ నుండి మైసూర్ వెళ్తున్న ట్రైన్ ధర్మవరం చేరుకునే సరికి బాధితురాలిని గుర్తించారు. అపరిచిత వ్యక్తి తనను ఇబ్బంది పెడుతున్నాడని చెప్పడంతో తమిళనాడు కు చెందిన రామరాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలు క్షేమంగా మైసూర్ వెళ్లేంత వరకు దిశ టీం పర్యవేక్షించింది. దిశ ాూా కు కాల్ చేసిన వెంటనే స్పందించిన పోలీసులకు బాధితురాలు కృతజ్ఞతలు చెప్పింది.

# కవ్వింపులతో పార్టీలు

గుంటూరు, జూన్ 1, ఎన్నికలు ఏవైనా పార్టీలకు కీలకమే. నెగ్గడానికి అనేక ఎత్తుగడలు వేస్తాయి. కానీ.. ఇటీవల కాలంలో ఎలక్షన్స్ అంటే అర్థమే మారిపోయింది. గతానికి ఇప్పటికి పోలికే లేదు. గత నాలుగేళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో వివిధ స్థాయిల్లో జరిగిన ఎన్నికలే నిదర్శనం. ఇక పార్టీల మధ్య అసలు సిసలు పోరంటే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలే. ఏపీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. వాటికి ఇంకా సమయం ఉన్నప్పటికీ.. అధికారంలో ఉన్న వైసీపీ.. విపక్ష టీడీపీ తమ అమ్ముల పొదిలోని అస్త్రాలను ఒక్కొక్కటిగా బయటకు తీస్తున్నాయి.అసెంబ్లీ ఎన్నికలు ఏపీలో కొత్త చరిత్ర సృష్టించాయి. అప్పటి వరకు అధికారంలో ఉన్న టీడీపీ కేవలం 23 స్థానాల్లో నెగ్గి ఘోర పరాజయాన్ని మూట గట్టుకుంటే.. వైసీపీ అంచనాలను మించి 151 సీట్లలో నెగ్గి రికార్డు నెలకొల్పింది. వార్ వన్‌సైడ్ అన్నట్టుగా ఫలితాలు వచ్చాయి. చూస్తుండగానే నాలుగేళ్లు గడిచిపోయింది. కళ్ల ముందు మళ్లీ ఎన్నికల చిత్రం కనిపిస్తోంది. సమయం లేదు మిత్రమా అన్నట్టు దూకుడు ప్రదర్శిస్తున్నాయి వైసీపీ, టీడీపీ.ఇటీవల కాలంలో వివిధ సభల్లో పాల్గొంటున్న సీఎం జగన్మోహన్‌రెడ్డి.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూనే.. విపక్షాలపై తీవ్రస్థాయిలో దాడి చేస్తున్నారు. చంద్రబాబు అండ్ కో అంటూ కన్నెర్ర చేస్తున్నారు కూడా. రాష్ట్రంలో పేదలకు, పెత్తందార్లకు మధ్య వార్ జరుగుతోందని చెబుతూనే.. రాబోయే కురుక్షేత్ర యుద్ధంలో దేవుడితోపాటు జనమే తనకు అండగా ఉంటారని గట్టి ధీమాతో ప్రకటనలు చేస్తున్నారు.ఇక మహానాడు వేదికగా రెండురోజుల పాటు ప్రసంగించిన టీడీపీ అధినేత చంద్రబాబు

సైతం వచ్చే ఎన్నికలను కురుక్షేత్ర యుద్ధంగా అభివర్ణించారు. ఏకంగా సమరశంఖమే పూరించారు. కౌరవ సభను గౌరవ సభగా మారుస్తానని కామెంట్ చేశారు బాబు.వైసీపీ, టీడీపీలు వచ్చే ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నాయి అని చెప్పడానికి వాళ్ల కామెంట్సే అద్దం పడుతున్నాయి. తగ్గేదే లేదన్నట్టుగా మాటలతో కవ్వింపులకు దిగుతున్నారు. ఏకంగా ఎన్నికలను యుద్ధంగా పరిగణిస్తూ అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. పొత్తులు.. ఎత్తులు.. జిత్తులు.. కుయుక్తులు రాజకీయ వాతావరణాన్ని ఎలాంటి మలుపు తిప్పుతాయో కానీ.. ఎన్నికలు సమీపించే కొద్దీ ఈ మాటలు కోటలు దాటే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సస్పెండ్ చేసినా పార్టీలో ఉన్నట్టేనా

రాజమండ్రి, జూన్ 1, చాలా రోజుల తర్వాత ఎమ్మెల్సీ అనంత బాబు వైసీపీలోకి రీ ఎంట్రీ ఇచ్చారు. పార్టీ కేడర్ కూడా ఆయన్ని ఘనంగానే స్వాగతించింది. అయితే.. ఇక్కడే ఒక ప్రాథమికమైన అనుమానం వస్తోందట. అధికార పార్టీ ఆయన మీద సస్పెన్షన్‌ని ఎత్తేసిందా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.తన కారు డ్రైవర్ హత్య, అరెస్ట్ తర్వాత అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసింది వైసీపీ నాయకత్వం. ఈ కేసులో ఆయన 210 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉండి.. గత డిసెంబర్ 15వ తేదీన బెయిల్ పై విడుదలయ్యారు. అప్పటి నుంచి ఇంటికే పరిమితం అయినా?రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పట్టు నిలుపుకోవడానికి రంపచోడవరంలో తాజాగా పొలిటికల్ రీ ఎంట్రీ ఇచ్చారు. ఇది చూసి ఆయన అనుచరులు సంబరాలు చేసుకుంటున్నారు. కానీ? వాస్తవానికి ఎమ్మెల్సీ మీద సస్పెన్షన్‌ని ఇంకా ఎత్తేయలేదు అధికార పార్టీ. అలాంటప్పుడు పార్టీ పరమైన కార్యక్రమాల్లో ఎలా పాల్గొంటారన్న ప్రశ్నకు నాయకులు ఎవరి దగ్గరా సమాధానం లేదు. పైకి సస్పెండ్ అంటున్నా? వాస్తవానికి ఆయన పార్టీ తరపున తిరగాలనే నాయకత్వం కోరుకుంటోందని, అందుకే .. సస్పెండైన వ్యక్తి పార్టీ నాయకుడిలా హడావిడి చేస్తున్నా.. చూసీ చూడనట్టుగా ఉంటోందని చెప్పుకుంటున్నారు. అనంతబాబుకు రంపచోడవరం ఏరియా గిరిజనుల్లో గట్టి పట్టుంది. ఎమ్మెల్యే ధనలక్ష్మికి మరోసారి టిక్కెట్ ఇవ్వాలని డిసైడైన వైసీపీ అధినాయకత్వం ఆమె మళ్ళీ గెలవాలంటే అనంతబాబు బయట తిరగాల్సిందేనని గట్టిగా నమ్ముతోందట. అందుకే కేసు పేరు చెప్పి పైకి సస్పెండ్ చేసినా?పరోక్షంగా పని చేసుకొమ్మని సంకేతాలు పంపినట్టు స్థానికంగా చెప్పుకుంటున్నారు. రీ ఎంట్రీపై నాయకత్వపు మౌనానికి అదే ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభ నిర్వహించారు. రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,నియోజకవర్గ పరిశీలకుడు పరీక్షిత్ రాజ్, నియోజకవర్గానికి చెందిన జడ్పీటిసిలు,ఎంపీటీసీలు సభకు రావడంతో.. అనంతబాబుపై సస్పెన్షన్‌ని ఎత్తేశారనే సంకేతాలు వెళ్ళాయట. హత్యారోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ ప్రస్తుతం బెయిల్‌పై ఉన్నారు. ఆయన్ని అసలు రాజ్యాంగ పదవి నుంచి కూడా తప్పించాలని ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేస్తోంది.

# నెక్స్ట్ ఏంటీ...

## సీబీఐ ఆచితూచి అడుగులు

హైదరాబాద్, జూన్ 1, వివేకా హత్య కేసులో కడప ఎంపీ అవినాష్ రెడ్డికి ఊరట లభించింది. హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్ పై తుది తీర్పు ఇచ్చింది. ఈ కేసులో ఎంపీ అవినాష్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. అయితే సీబీఐ తదుపరి చర్యలపై ఉత్కంఠ నెలకొంది. ఈ కేసును ఎలా ముందుకు తీసుకెళ్తుందో వేచిచూడాలి.కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది తెలంగాణ హైకోర్టు. వైఎస్ వివేకా హత్య కేసు విచారణలో అవినాష్ రెడ్డికి ఊరట లభించినట్లు అయింది. అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై గత కొన్ని రోజులగా హైకోర్టులో వాదనలు జరుగుతున్నాయి. బెయిల్ కోసం అవినాష్ రెడ్డి సుప్రీంకోర్టు వరకూ వెళ్లారు. అయితే తాజాగా హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో అవినాష్ వర్గం ఊపిరిపీల్చుకుంది. బెయిల్ ఇవ్వొద్దని సీబీఐ గట్టిగా వాదనలు వినిపించినా ఫలితంలేకపోయింది. సీబీఐ వాదనలతో ఏకీభవించని హైకోర్టు అవినాష్ కు బెయిల్ గ్రాంట్ చేసింది. ఇప్పుడు సీబీఐ తదుపరి చర్యలపై ఉత్కంఠ నెలకొంది.వివేక హత్య కేసు విచారణలో ఎంపీ అవినాష్ రెడ్డి సహకరించడంలేదని సీబీఐ వాదనలు వినిపించింది. విచారణలో అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని అభియోగించింది. అవినాష్ అనుచరులు సాక్షులను బెదిరిస్తున్నారని సీబీఐ తెలిపింది. హైకోర్టులో బెయిల్ పిటిషన్ పై సుదీర్ఘ వాదనలు జరిగింది. ఈ వాదనల్లో సీబీఐ పలు కీలక విషయాలు ప్రస్తావించింది. వివేకా హత్యకు మూడు నెలల ముందే కుట్ర జరిగిందని తెలిపింది. రాజకీయ కోణంలోనే హత్య జరిగిదని వెల్లడించింది. హైకోర్టు వెకేషన్ బెంచ్ ఓ సీల్డ్ కవర్‌లో సాక్షుల వాంగ్మూలాలు సమర్పిస్తామని చెప్పింది. పిటిషనర్‌కు సాక్షుల వివరాలు ఇవ్వలేమని, వారిని బెదిరించే అవకాశం ఉందని సీబీఐ చెప్పింది. విచారణలో ఓ కీలక సాక్షి ఉన్నారని, ఆ వాంగ్మూలం పరిశీలించాలని కోర్టును కోరింది. హత్య జరిగిన రోజున నిందితుడు అవినాష్ రెడ్డి ఇంట్లో ఉన్నారని ఎలా చెప్తారని కోర్టు ప్రశ్నించింది. 2017 ఎమ్మెల్సీ ఎన్నికల్లోనే మేనేజ్ చేసి ఉ ండొచ్చు కదా హత్య చేయాల్సిన అవసరం ఏముందని కోర్టు సీబీఐని ప్రశ్నించింది.ఎంపీ అవినాష్ రెడ్డి తల్లికి గుండెపోటు రావడంతో ముందుగా ఆమెను కర్నూలులోని ఆసుపత్రికి తరలించారు. సీబీఐ విచారణకు వెళ్లాల్సిన అవినాష్ రెడ్డి... గైర్హాజరై కర్నూలు వెళ్లారు. అయితే విచారణను తప్పించుకునేందుకు అవినాష్ రెడ్డి సాకులు చెబుతున్నారని ఆయనను అరెస్టు చేస్తామని సీబీఐ అధికారులు కర్నూలు వెళ్లింది. కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రిలో ఉన్న అవినాష్ రెడ్డి అరెస్టు చేయకుండా వైసీపీ ఎమ్మెల్యే, పార్టీ శ్రేణులు అడ్డుకున్నాయని విమర్శలు వచ్చాయి. అనంతరం అవినాష్ రెడ్డి తల్లిని హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. ముందస్తు బెయిల్ పై ముందు తాత్కాలిక తీర్పు ఇచ్చిన కోర్టు... బుధవారం తుది తీర్పు ఇచ్చే వరకు అవినాష్ రెడ్డిని అరెస్టు చేయొద్దని తీర్పు ఇచ్చింది. తాజాగా తుదితీర్పు ఇస్తూ ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

## ఫైబర్ నెటలో కొత్త సినిమాలు

### జూన్ 2 నుంచి ఫస్ట్ డే ఫస్ట్ షో

విజయవాడ, జూన్ 1, కొత్త సినిమా విడుదలైన రోజే ఇంట్లో కూర్చుని వీక్షించే సదుపాయాన్ని ఏపీ ఫైబర్ నెట్ కల్పిస్తోంది. థియేటర్లలో సినిమా విడుదలైన రోజే రూ.99కే ఇంట్లో కూర్చుని సినిమా ఏపీ ఫైబర్ నెట్ కొత్త సదుపాయాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. కొత్త సినిమాలు థియేటర్లలో విడుదలైన రోజే.. రాష్ట్రంలోని ప్రేక్షకులు తమ ఇంట్లో కూర్చుని చూడొచ్చని ఏపీ ఫైబర్‌నెట్ ప్రకటించింది.ఏపీ ఫైబర్‌నెట్ లిమిటెడ్ ద్వారా కొత్త సినిమాలు ఆన్‌లైన్ విడుదల చేస్తామని ఫైబర్‌నెట్ ఛైర్మన్ గౌతమ్ రెడ్డి చెప్పారు. "సినిమా తీసే నిర్మాతకు, చూసే ప్రేక్షకుడికి ఇద్దరికీ లాభం కలిగేలా కొత్త సినిమా అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.ఫస్ట్‌డే.. ఫస్ట్‌షో అనే పద్ధతిలో ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు. జూన్ 2న విశాఖపట్నంలో లాంఛనంగా ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. ఏపీఎస్ఎఫ్ఎల్‌లో మొదటిసారి నిరీక్షణ సినిమా ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.రూ.99తో ఫైబర్‌నెట్ వినియోగదారుడు సబ్‌స్క్రైబ్ చేసుకుంటే కొత్త సినిమా చూడొచ్చని వివరించారు. సబ్‌స్క్రైబ్ చేసుకున్నప్పటి నుంచి 24 గంటల వరకు ఆ సినిమా చూసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఓటీటీ తరహాలో కాకుండా నేరుగా లైవ్‌లో స్ట్రీమింగ్‌లా ఉంటుందని వివరించారు.గ్రామీణప్రాంతాల్లో ఏపీఎస్ఎఫ్ఎల్ కనెక్టివిటీ ఎక్కువగా ఉ ండడంతో పట్టణాలకు వచ్చి థియేటర్లలో సినిమా చూడలేని వారికి ఇది బాగా ఉపయోగపడుతుందని వివరించారు.ఏపీలో ఫైబర్‌నెట్ కనెక్షన్లను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు 55వేల కి.మీ ఓఎఫ్‌సీని తీసుకెళ్లాలన్న లక్ష్యం పెట్టుకున్నట్లు గౌతంరెడ్డి చెప్పారు. ఇప్పటివరకు 37వేల కి.మీ. వరకు లైన్లు వేశామన్నారు.11,254 గ్రామ పంచాయతీల్లో 7600 పైచిలుకు గ్రామాలకు ఫైబర్‌నెట్ కనెక్టివిటీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలందరికీ తమ సేవలను చేరువ చేసేందుకు రెండు మూడు నెలల్లో కొత్త బాక్సులపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇప్పటికే 5 కంపెనీలతో చర్చించామని, వచ్చే నాలుగేళ్లలో ఏపీఎస్ఎఫ్ఎల్‌ను మరింత బలోపేతం చేయడానికి ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు.

## విజయవాడకు మెట్రో భాగ్యం లేదా

విజయవాడ, జూన్ 1, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టును ముందుకు కదలడం లేదు. తాజాగా ఏపీ ప్రభుత్వం మెట్రో ప్రాజెక్టు నిర్మాణానికి విజయవాడ గ్రామీణ మండలంలోని ఎనికేపాడు గ్రామం పరిధిలో 3 వేల 272.55 చదరపు గజాల భూసేకరణ ప్రతిపాదనను ఉపసంహరించుకుంది. దీనికి సంబంధించి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఏపీ ప్రభుత్వ చర్యలు చూస్తూ ఉంటే విజయవాడ మెట్రోరైలు ప్రాజెక్టు ముందుకు కదలడం కష్టమేనని అంటున్నారు. గత ప్రభుత్వం 2017లో మెట్రో రైల్ నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించేందుకు ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. దానిలో భాగంగా ఎనికేపాడు పరిధిలోని వివిధ సర్వే నెంబర్లలోని 3 వేల 272.55 చదరపు గజాల్ని తీసుకోవాలని నిర్ణయించింది. వాటిలో కొంత గ్రామకంఠం భూమితో పాటు, వివిధ వ్యక్తులకు చెందిన ఇళ్ల స్థలాలున్నాయి. ఆ భూ సేకరణ ప్రతిపాదన రద్దు చేస్తూ కలెక్టర్ ఇప్పుడు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో జారీ చేసిన భూసేకరణ ముసాయిదా నోటిఫికేషన్ గడువు 2019లోనే ముగిసిందని, భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం మెట్రోరైల్ ప్రాజెక్టుపై ముందుకు వెళ్లాలని నిర్ణయిస్తే అప్పుడు మళ్లీ కొత్త నోటిఫికేషన్ జారీ చేస్తామని కలెక్టర్ ఆ ఉ త్తర్వుల్లో పేర్కొన్నారు. విజయవాడ మెట్రో రైల్ మార్గం కోసం గత ప్రభుత్వం భూసేకరణకు ప్రతిపాదించింది. ఆ భూమిని భూసేకరణ నుంచి తప్పిస్తే వాటి యజమానులు అక్కడ భవనాలు నిర్మించుకోవచ్చు.

# తెలంగాణ కోసం ప్రొఫెసర్ జయశంకర్

హైదరాబాద్, జూన్ 1, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై దశాబ్ది వేడుకల్ని జరుపుకుంటున్న వేళ, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు లక్ష్యంగా ఉద్యమకారుల్ని ఏకం చేసిన ప్రొఫెసర్ జయశంకర్‌ను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణ జాతి పితగా, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే బతుకంతా గడిపిన ప్రొఫెసర్ జయశంకర్‌ను దశాబ్ది వేడుకల సందర్భంగా స్మరించుకోవాల్సి ఉంది. వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట్ గ్రామంలో లక్ష్మీకాంతరావు, మహాలక్ష్మి దంపతులకు 1934 ఆగష్టు 6వ తేదీన జయశంకర్ జన్మించారు. ఆయనకు ముగ్గురు సోదరీమణులు, ఇద్దరు సోదరులు ఉన్నారు.తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలు, అసమానతలపై జయశంకర్ విద్యార్థి దశ నుంచి పోరాటంచేశారు. 1952 నాన్ ముల్కీ ఉద్యమంలో నుంచి సమరశీల ఉద్యమాల్లో కీలక పాత్ర పోషిస్తూ వచ్చారు. ఎవరు మాట్లాడటానికి సాహసించని సమయంలో 1954లో విశాలాంధ్ర ప్రతిపాదనను గట్టిగా వ్యతిరేకించిన ధీశాలి ప్రొఫెసర్ జయశంకర్.మొదటి ఎస్సార్సీ కమిషన్ ఎదుట హాజరై విశాలాంధ్ర ఏర్పాటును వ్యతిరేకిస్తూ తన వాదనలు వినిపించారు. తెలంగాణ రాష్ట్ర డిమాండ్‌ను 1969 నుంచి సునిశితంగా అధ్యయనం చేస్తూ విశ్లేషించారు. ఉర్దూ మీడియం పాఠశాలలు మాత్రమే అందుబాటులో ఉన్న రోజుల్లో ప్రొఫెసర్ జయశంకర్ హన్మకొండ వెళ్లి లష్కర్ వీధిలోని మర్కజీ పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేశారు.హన్మకొండ న్యూ హైస్కూల్‌లో మాధ్యమిక విద్య, హన్మకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హయ్యర్ సెకండరీ విద్య పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్శిటీలో బిఏ పూర్తి చేశారు. ఆర్ట్స్‌తో పాటు సైన్స్, సైన్స్‌తో పాటు ఆర్ట్స్ కోర్సులు తప్పనిసరిగా చదవాలన్న నిబంధనలకు అనుగుణంగా అన్ని సబ్జెక్టుల్లో మెరుగైన ర్యాంకులు సాధించారు.అర్థశాస్త్రంపై అభిమానంతో బెనారస్ హిందూవర్శిటీ,అలీగఢ్ యూనివర్శిటీల నుంచి ఎకనామిక్స్‌లో పీజీ పూర్తి చేశారు.హన్మకొండలో బీఈడీ పూర్తి చేసి 1960లో ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించారు. అధ్యాపకుడిగా ఎంతో మందికి విద్యబోధన చేశారు.1952లో జరిగిన ముల్కీ ఉద్యమంలో భాగంగా విశాలాంధ్ర ఏర్పాటుకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలతో జయశంకర్ ఉద్యమ జీవితం మొదలైంది. 1968-69లో జరిగిన జై తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ ఉపాధ్యాయుడిగా ఉంటూనే కీలక పాత్రపోషించారు. ఐదుదశాబ్దాల ఉద్యమ ప్రస్థానంలో ఎన్నో పదవులు, ప్రలోభాలు వచ్చినా నమ్మిన సిద్ధాంతాన్ని మాత్రం విడిచిపెట్టకుండా చివరి వరకు పోరాడారు.1996 మలిదశ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ విద్యావంతుల ఐక్య వేదిక ఏర్పాటులో జయశంకర్ కీలక పాత్ర పోషించారు. 2001లో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన సమయంలో ఆ పార్టీకి ముఖ్య సిద్ధాంతకర్తగా వ్యవహరించారు.

ఇతర రాజకీయ పార్టీలకు భిన్నంగా ఉద్యమ పార్టీగా టిఆర్ఎస్‌ను మలచడంలో, ఉద్యమ స్వరూపాన్ని రూపొందించడంలో ప్రొఫెసర్ జయశంకర్ కీలక పాత్ర పోషించారు.తెలంగాణ భావజాలాన్ని వ్యాప్తి చేస్తూనే పలు పదవుల్ని అలంకరించారు. 1975-79 మధ్య వరంగల్ సీకేఎం కాలేజీ ప్రిన్సిపల్ గా పనిచేశారు. 1979-81వరకు కాకతీయ వర్శిటీ రిజిస్ట్రార్‌గా, 1982-91వరకు హైదరాబాద్ సీఫెల్ రిజిస్ట్రార్‌గా పనిచేశారు. 1991-94వరకు కాకతీయ వర్శిటీ వీసీగా పనిచేశారు. 2004-06మధ్య కాలంలో ప్రభుత్వ జాతీయ కమిషన్ ఆర్గనైజింగ్ సెక్టార్ సభ్యుడిగా,కేరళాలోని మహాత్మగాంధీ వర్శిటీ ప్లానింగ్ బోర్డు సభ్యుడిగా, సీఫెల్, ఆర్ఈసీలలో బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ సభ్యుడిగా పనిచేశారు.తెలంగాణ సాధనలో రాజకీయ అంటరానితనాలు ఉండకూడదని, అందరితో కలిసి పనిచేస్తానని ప్రకటించిన తెలంగాణ మార్గదర్శి ప్రొఫెసర్ జయశంకర్ అని, ఉద్యమంలో అనేక ప్రవాహాలు ఉంటాయని అవకాశం ఉంటే కలిసి పనిచేయాలని, కుదరకుంటే సమన్వయంతో లేకుంటే సహకారంతో అదీ కుదరకపోతే సమాంతరంగా ఒకరికొకరు నిందించుకోకుండా పనిచేయాలని దిశానిర్దేశం చేయడం ద్వారా తెలంగాణ స్వప్నాన్ని సాధించడం ద్వారా తెలంగాణ జాతిపిత అయ్యారు ప్రొఫెసర్ జయశంకర్. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కళ్లారా చూడక ముందే 2011 జూన్ 21న క్యాన్సర్‌తో చికిత్స పొందుతూ కన్నుమూశారు.

# మూడు రోజుల్లోనే రూ.50,000 కోట్ల విలువైన 2 వేల నోట్ల మార్పిడి

## 2000 రూపాయల నోటు మార్పిడిపై సుప్రీంకోర్టులో కీలక పరిణామం..

న్యూఢిల్లీ జూన్ 1 భారతీయ రిజర్వు బ్యాంక్, భారతీయ స్టేట్ బ్యాంక్ రూ.2,000 నోట్ల మార్పిడికి అనుసరిస్తున్న విధానాన్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో అపీలు దాఖలు చేసే ప్రయత్నం జరిగింది. ఎటువంటి గుర్తింపు పత్రాల అవసరం లేకుండానే ఈ నోట్లను మార్చుకోవడానికి అవకాశం కల్పించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఢిల్లీ హైకోర్టు మే 29న తోసిపుచ్చింది. దీనిపై పిటిషనర్ సర్వోన్నత న్యాయస్థానంలో అపీలు చేశారు. మూడు రోజుల్లోనే రూ.50,000 కోట్ల విలువైన నోట్లను మార్చుకున్నారని, బ్లాక్ మనీని వైట్ మనీగా మార్చుకుంటున్నారని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. అయినప్పటికీ ఈ అపీలుపై అత్యవసర విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.పిటిషనర్ అశ్విని ఉపాధ్యాయ సుప్రీంకోర్టు లో ఈ అపీలును దాఖలు చేసేందుకు ప్రయత్నించారు. ఐడీ ప్రూఫ్ లేకుండా రూ.2000 నోట్లను మార్చుకోవడానికి అవకాశం కల్పించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. డ్రగ్ మాఫియాలు, హంతకులు తమ వద్దనున్న నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకుంటారని ఆరోపించారు. ఈ నోట్ల మార్పిడి లేదా జమ చేసేటపుడు బ్యాంకులు రిక్విజిషన్ స్లిప్ వంటివాటిని అడగటం లేదన్నారు. మూడు రోజుల్లో రూ.50 వేల కోట్ల రూపాయల విలువైన రూ.2000 నోట్లను మార్చేశారన్నారు. ఇలా జరగడం ప్రపంచంలో ఇదే మొదటిసారి అని చెప్పారు.సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధాంశు ధూలియా మాట్లాడుతూ, ఇలాంటి పిటిషన్లను సమ్మర్ వెకేషన్ సమయంలో తాము అనుమతించబోమన్నారు. వేసవి సెలవుల తర్వాత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం వద్ద మెన్షన్ చేయాలని తెలిపారు. పిటిషనర్ స్పందిస్తూ, అప్పటికి నల్లధనమంతా తెల్లధనంగా మారిపోతుందన్నారు. అయినప్పటికీ ఈ అపీలుపై విచారణకు సుప్రీంకోర్టు అంగీకరించలేదు. ఈ ధర్మాసనంలో జస్టిస్ కేవీ విశ్వనాథన్ కూడా ఉన్నారు.భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) క్లీన్ నోట్ పాలసీలో భాగంగా రూ.2,000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరించింది. సెప్టెంబరు 30నాటికి ఈ నోట్లను మార్చుకోవచ్చునని, లేదా, బ్యాంకు ఖాతాల్లో జమ చేసుకోవచ్చునని చెప్పింది. మే 19న ఆర్బీఐ, మే 20న ఎస్‌బీఐ జారీ చేసిన నోటిఫికేషన్ల ప్రకారం రూ.2000 నోట్లను రిక్విజిషన్ స్లిప్స్ లేదా ఆధార్ కార్డు వంటివేవీ లేకుండానే మార్చుకోవచ్చు. ఇటువంటి నిబంధనల వల్ల చట్టవిరుద్ధ, అక్రమ సొమ్మును చట్టబద్ధమైన సొమ్ముగా మార్చుకుంటారని పిటిషనర్ అశ్విని కుమార్ ఉపాధ్యాయ ఆరోపించారు. అవినీతి నిరోధక చట్టం లక్ష్యాలకు విరుద్ధంగా ఈ మార్పిడి జరుగుతుందన్నారు. నిష్కళంక, పారదర్శక పాలన లేనిదే భారత దేశం అభివృద్ధి చెందదని చెప్పారు. దీని కోసం అవినీతి రహిత సమాజం ప్రాథమిక అవసరమని తెలిపారు. భారత రాజ్యాంగంలోని అధికరణ 21 ప్రకారం జీవించే హక్కుకు హామీ ఉందన్నారు. రాజ్యాంగ ప్రవేశిక సువర్ణ లక్ష్యాలను నిర్దేశించిందన్నారు.

# ఖమ్మం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి

ఖమ్మం జిల్లాలోని కొణిజర్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం ఉదయం కొణి జర్ల మండల కేంద్రం సమీపంలోని పెట్రోల్‌బంకు ఎదురుగా లారీ కారు పరస్పరం ఢీ కొనడంతో ముగ్గురు దుర్మరణం చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని తీవ్ర గాయపడిన వ్యక్తిని అంబులెన్స్‌లో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. మృతులు వైరా మండలం విప్పలమడక గ్రామానికి చెందిన పారుపల్లి రాజేష్, సుజాత దంపతులు, కుమారుడు అశ్విత్(13)గా గుర్తించారు. హైదరాబాద్‌లో ప్రైవేట్ ఫార్మసీ కంపెనీలో రాజేష్ ఉద్యోగి. హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వస్తుండగా ఈరోజు తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఒకే కుటుంబంలో ముగ్గురు చనిపోవడంతో గ్రామంలో విషాదం నెలకొంది....

# కల్తీ విత్తనాలకు "చెక్" ఏడేనా

ఖమ్మం పంట కాలం మొదలవుతుందంటే కల్తీ, నకిలీ విత్తనాలే అసలువి అంటూ వ్యాపారులు, ఏజెంట్లు రైతన్నపై ఒత్తిడి తెస్తారు. కాగా అక్రమాలకు ప్రస్తుతం టాస్క్?ఫోర్స్?ఆఫీసర్లు, పోలీసులు చెక్? పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందుకు ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి ఆఫీసర్ల టాస్క్?ఫోర్స్? టీమ్? ఇటీవల ఖమ్మం నగరంలోని విత్తన షాపులపై దాడులు చేసింది. సుందర్? టాకీస్ ?రోడ్?లోని అగ్రిహట్ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్?షాపులో తనిఖీ చేయగా అత్యధిక డిమాండ్?ఉన్న యూఎస్7069 అనే రకం పత్తి విత్తనాలను అక్రమంగా బెంగళూరుకు తరలించినట్టు గుర్తించారు. దాదాపు 3వేల విత్తన ప్యాకెట్ల విలువ రూ.25.60 లక్షలు ఉంటుందని ఆఫీసర్లు లెక్కగట్టారు. ట్రాన్స్ పోర్ట్ ద్వారా కర్ణాటకకు తరలించినట్టు ఎంక్వైరీలో తేలింది. దీనిపై టాస్క్ ఫోర్స్ ఆఫీసర్లు త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, విత్తన డిస్ట్రిబ్యూటర్?మీద కేసు నమోదు చేశారు. జిల్లాపై స్పెషల్? ఫోకస్?...జిల్లాలో నకిలీ, కల్తీ విత్తనాలకు చెక్?పెట్టేందుకు ఆఫీసర్లు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఏటా కొందరు వ్యాపారులు రాత్రివేళల్లో గ్రామాల్లో రైతులకు నేరుగా విత్తనాలు అమ్మేందుకు తిరుగుతుంటారు. దళారులు, గ్రామాల్లో ఉండే పెద్ద రైతులతో పరిచయాలు పెంచుకుని, బ్రాండెడ్ కంపెనీల లేబుళ్లను చూపిస్తూ కల్తీ విత్తనాలను అంటగడుతుంటారు. ఇదే సమయంలో కొందరు షాపులు నిర్వహించే లైసెన్స్ దారులు కూడా డబ్బుల కోసం ఇలాంటి దందాలు చేస్తుంటారు. వాటిని కొనుగోలు చేసిన రైతులు పంటకు పూత రాక, కాయలేక, చివరకు మోసపోయామని గుర్తిస్తుంటారు. ఇది ఏటా రొటీన్ గా జరిగేదే. అయితే ఇలాంటి తంతుకు ఈసారి ఆఫీసర్లు బ్రేక్?పెట్టినట్టే కనిపిస్తోంది. వ్యవసాయ శాఖ ఆఫీసర్లు, పోలీసులతో కలిసి ఏర్పాటు చేసిన టాస్క్?ఫోర్స్?టీమ్?ల తనిఖీలు, రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా అధికారులు రైతులను చైతన్య పరిచే ప్రయత్నం చేస్తున్నారు. చెక్?పోస్టుల వద్ద గట్టి నిఘా...ఖమ్మం జిల్లాను ఆనుకొని ఏపీ, ఛత్తీస్ గడ్ రాష్ట్ర సరిహద్దులున్నాయి. ప్రధానంగా ఏపీ నుంచి జిల్లాలోకి ఫేక్?సీడ్స్? రాకుండా చెక్?పోస్టుల వద్ద నిఘా పెంచారు. అయితే వాహనాల ద్వారా కాకుండా వ్యాపారులు కొత్త మార్గాలు వెతుకుతున్నారు. కొరియర్, ట్రాన్స్ పోర్టు ద్వారా విత్తనాలను పంపిస్తున్నారు. ఇటీవల ఖమ్మంలోనూ ఇదే తరహాలో ఓ ఘటన వెలుగు చూసింది. డిమాండ్?ఉన్న కంపెనీ విత్తనాలను ట్రాన్స్ పోర్ట్ ద్వారా బ్లాక్?మార్కెట్ కు తరలించినట్టు గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేశారు. గతేడాది ముదిగొండ మండలంలో కొందరు రైతులు నకిలీ మక్క విత్తనాలు పెట్టడంతో దాదాపు30 ఎకరాల్లో పంట నష్టపోయారు. దీంతో ఈసారి అలాంటి ఘటనలు రిపీట్ కాకుండా ఆఫీసర్లు చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల కలెక్టర్ వీపీ గౌతమ్ ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ ఆఫీసర్లు, పోలీసులు, విత్తన కంపెనీల ప్రతినిధులతో సమీక్ష జరిగింది. ఆ తర్వాత డివిజన్ల వారీగా పోలీసులు కూడా మీటింగ్స్?పెట్టి విత్తన షాపుల్లో అవకతవకలు జరగకుండా చూస్తున్నారు. ఎప్పటికప్పుడు రికార్డుల తనిఖీ చేస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులు నేరుగా గ్రామాల్లో విత్తనాలు అమ్మకుండా కట్టడి చేయగలిగితే సక్సెస్?అయినట్టేనని ఆఫీసర్లు భావిస్తున్నారు...

# పేర్లు మార్చి.. ఏ మార్చి... ముంచేశాడు

హైదరాబాద్, జూన్ 1, (న్యూస్ పల్స్) హైదరాబాద్‌లో ఆరేళ్ల క్రితం నిషేధించిన మల్టీ లెవల్ మార్కెటింగ్ పథకానికి పేరు మార్చి కొత్త పేరుతో జనాలను ఏమార్చి కోట్ల రుపాయలు కొల్లగొట్టినట్టు పోలీసులు గుర్తించారు.కొన్నేళ్ల క్రితం పోలీస్ కేసులతో మూతబడిన క్యూ నెట్ సంస్థ వి ఎంపైర్‌గా మార్చి లావాదేవీలు నిర్వహించి జనాల్ని ముంచింది. హైదరాబాద్‌లో కొన్నేళ్ల క్రితం పోలీసులు నిషేధించిన క్యూనెట్ సంస్థ వి-ఎంపైర్‌గా పేరు మార్చుకొని అమాయకులు, నిరుద్యోగులను మోసగిస్తున్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించారు.సికింద్రాబాద్ స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో నలుగురు యువతులు, ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తుండగా క్యూనెట్ వ్యవహారం వెలుగుచూసింది. ఈ కేసులో 12 మందిని అరెస్టుచేశారు. అనంతరం కేసు దర్యాప్తును సీసీఎస్‌కు బదిలీచేశారు.డీసీపీ శబరీష్ ఆధ్వర్యంలో 3 నెలలుగా గాలించి ప్రధాన సూత్రధారి బెంగళూరుకు చెందిన జి.రాజేష్ అలియాస్ రాజేష్‌ఖన్నాతో పాటు నగరానికి చెందిన మనీష్ కత్తి, సయ్యద్ అజ్మత్ మెహ్దీ సజ్జద్‌లను అరెస్టుచేశారు. నగరంలో బోనస్‌లు, బహుమతుల పేరిట ఎరవేస్తూ మోసాలకు పాల్పడుతున్న రెండు మల్టీమార్కెటింగ్ సంస్థలపై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్‌తో పాటు డీసీపీలతో కలిసి వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాకు చెందిన గుమ్మడిల్లి రాజేష్ అలియాస్ రాజేష్‌ఖన్నా క్యూనెట్ సంస్థను నిర్వహిస్తున్నాడు. ఎంబీఏ పూర్తిచేసిన రాజేష్ హాంకాంగ్ కేంద్రంగా ప్రారంభించిన క్యూనెట్‌లో పనిచేశాడు.2017లో భారత్‌లో క్యూనెట్ కార్యకలాపాలను నిషేధించాక వి-ఎంపైర్ పేరుతో దక్షిణ భారత దేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడు. రాజేష్ అనుచరులు స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో కార్యాలయం ప్రారంభించి మోసాలకు తెరలేపారు. విహాన్ డైరెక్ట్ సెల్లింగ్ ప్రైవేటు లిమిటెడ్‌లో పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చంటూ ప్రచారంచేశారు.రాజేష్ ఆధ్వర్యంలో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించారు. నెలకు రూ.20,000 పెట్టుబడితో రూ.60వేల ఆదాయం, రూ.50వేల పెట్టుబడితో రూ.లక్షన్నర సంపాదన వస్తుందంటూ మభ్యపెట్టారు. దీంతో పేద, మధ్యతరగతి కుటుంబాల యువతీ, యువకులు అప్పులు తెచ్చి మరీ ఇతడికి చెల్లించారు.ఈ క్రమంలో దాదాపు 150 మంది బాధితుల నుంచి రూ.3 కోట్లు వసూలుచేశారు. కొంతకాలం పెట్టుబడికి ఆదాయం ఇస్తూ వచ్చినా తరువాత ముఖం చాటేసేవారు. చెల్లించిన సొమ్ము వెనక్కి తీసుకోవాలంటే ఒక్కొక్కరు మరో ఇద్దరిని సభ్యులుగా చేర్పించాలంటూ షరతు విధించేవారు. దీంతో తమ సొమ్ము తిరిగి రాబట్టుకోడానికి బాధితులు నిర్వాహకులు చెప్పినట్టు చేసేవారు.స్వప్నలోక్ అగ్నిప్రమాదంతో వీరి మోసాలు వెలుగుచూడడంతో విహాన్ సంస్థకు చెందిన 35 బ్యాంకు ఖాతాల్లో రూ.54 కోట్లు సీజ్ చేసినట్లు సీపీ చెప్పారు. ఈ కేసులో నగదు చెల్లించిన బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. కేసులో ప్రధాన నిందితుడైన రాజేష్‌ఖన్నా కోసం రెండు నెలలు గాలించి అరెస్టు చేశామని సీసీఎస్ డీసీపీ శబరీష్ వివరించారు.రూ.2వేలు ఖరీదుచేసే చేతి వాచీని మల్టీ లెవల్ మార్కెటింగ్ సంస్థలో సభ్యత్వం కోసం రూ.59,020కి విక్రయిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. పిరమిడ్ తరహాలో రాయితీలు, బోనస్‌లు, బహుమతుల ఎరవేస్తూ నగరంలో మల్టీమార్కెటింగ్ మాయాజాలంతో పలు సంస్థలు మోసాలకు పాల్పడుతున్నాయని వెల్లడించారు.ఇ-స్టోర్ ఇండియా- యాక్సిస్ ఇ క్రాప్ ప్రైవేటు లిమిటెడ్, ఆయుర్వేదిక్ హెల్త్ ప్రొడక్ట్స్ ప్రైవేటు లిమిటెడ్ పేరుతో మనీష్, సయ్యద్ అజ్మల్ మార్కెటింగ్ ఇన్‌ఛార్జులుగా సూపర్ మార్కెట్ స్కీమ్ ప్రారంభించారు. స్కీంలో చేరిన సభ్యులు ప్రతి నెలా రూ.9000 ఉత్పత్తులు కొనుగోలు చేస్తే లాభాలు, రాబడి అందిస్తామంటూ ఆశ చూపించారు. పెట్టుబడి పెడితే ప్రతి నెలా రూ.లక్ష లాభం వస్తుందంటూ నమ్మించడంతో తెలుగు రాష్ట్రాల్లో 300 మంది రూ.కోట్లు ముట్టజెప్పారు. ఇలా దేశవ్యాప్తంగా రూ.1000 కోట్లు వసూలుచేశారు. కొన్నినెలలు ఠంచనుగా అందజేసినా, తరువాత చేతులెత్తేశారు. ఈ సంస్థల బాధితులు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉన్నారని సీపీ తెలిపారు.ప్రస్తుతం అరెస్టుచేసి వారి బ్యాం కు ఖాతాల్లోని రూ.6.50 కోట్లు సీజ్‌చేశామని పేర్కొన్నారు. వీరి సంస్థల్లో చేరి ఎవరైనా మోసపోతే వెంటనే డయల్ 100, స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సూచించారు.

# ప్రణాళికాబద్ధంగా రోజువారీ కార్యక్రమాలు నిర్వహించి దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**రైతు వేదికల కేంద్రంగా రైతు దినోత్సవం నిర్వహణ**

**ప్రతి ప్రోగ్రాం ఫోటోగ్రాఫీ, వీడియోగ్రాఫీ తో రికార్డు చేయాలి**

**భోజన సౌకర్యాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి**

**మామిడి తోరణాలు, పూల దండలతో సుందరంగా అలంకరించాలి**

**దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై అధికారు లతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

జయశంకర్ భూపాలపల్లి ప్రణాళికాబద్ధంగా రోజువారీ కార్యక్రమాలు నిర్వహించి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. గురువారం ప్రగతిభవన్ సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ట్.ఎస్.దివాకర, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.... రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భ ంగా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి రోజూ నిర్వహించు కార్యక్రమా లను ప్రజా ప్రతినిధుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని, కార్యక్రమం మొదలు నుంచి ముగింపు వరకు ప్రతి అంశాన్ని ముందుగా ఎవరు, ఏ కార్యక్రమాలు నిర్వహించాలి అనే అంశం నిర్ధారించకొని, విధులను కేటాయించుకొని, ఎటువంటి లోటు పాట్లు లేకుండా, ప్రశాంతంగా కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయాలని, కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, నిర్లక్ష్యం కనబర్చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యక్రమంతో పాటు, ప్రత్యేకంగా జూన్ 3న రైతు దినోత్సవం, జూన్ 7న సాగునీటి దినోత్సవం, జూన్ 8న ఊరూరా చెరువుల పండుగ నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ××జిల్లాలో ఉన్న 45 రైతు వేదికలలో రైతు దినోత్సవం నిర్వహించాలని, వ్యవసాయ అధికారులు, ఎంపిడిఓ, ఎంపిఓ, తహసిల్దార్, ఇతర అధికారులు ఆధ్వర్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు.రైతు వేదిక క్లస్టర్ పరిధిలో ఉన్న 3, 4 గ్రామాల నుంచి రైతులను ట్రాక్టర్, ఎడ్ల బండ్లలో ర్యాలీ లాగా ఉదయం 10 గంటల లోపు రైతు వేదికలను చేరుకోవాలని, వ్యవసాయ శాఖలో సాధించిన ప్రగతి గ్రామాల వారీగా రైతులకు తెలియ జేయాలని, రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ మొదలగు వివిధ పథకాల ద్వారా ప్రతి రైతుకు జరుగుతున్న లబ్ధి, యాసంగి లో ముందస్తు సాగు ప్రణాళిక, ఆయిల్ పామ్ సాగు కు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీల పై ప్రత్యేకంగా వివరించాలని కలెక్టర్ తెలిపారు. రైతుబంధు సమితి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధుల తో సమన్వయం చేసుకుంటూ రైతులను సమీకరించాలని, క్లస్టర్ వారీగా ప్రత్యేక అధికారులను నియమించాలని, రైతు వేదిక దగ్గర ఏర్పాట్లు ప్రత్యేకంగా పరిశీలించాలని, పరిసరాల పరిశుభ్రత, భోజన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, ఎక్కడా తోపులాటలు జర్గకుండా జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ తెలిపారు. భోజనం సుచి,శుభ్రతతో రుచిగా ఉండాలని, ఓపికతో ఉండే వారు వడ్డించేలా చూడాలని అన్నారు.జూన్ 7న సాగునీటి దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ పరిధిలో వేడుకలు నిర్వహించాలని, సాగునీటి రంగంలో సాధించిన విజయాలు ఘనంగా చాటాలని కలెక్టర్ తెలిపారు. జూన్ 8న నిర్వహించు ఊరూరా చెరువుల పండుగ కోసం ప్రజా ప్రతినిధులను సంప్రదించి ప్రతి గ్రామంలో పెద్ద చెరువు ఎంపిక చేయాలని, చెరువు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఊరూరా చెరువుల పండుగ సందర్భంగా ప్రతి గ్రామంలో వేడుకలు, భోజన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని , బతుకమ్మ, బోనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు నిర్వహించాలని, కట్ట మైసమ్మ పూజ చేయాలని కలెక్టర్ తెలిపారు.

# బాన్సువాడ ఏరియా ఆస్పత్రి లో అగ్ని ప్రమాదం

కామారెడ్డి బాన్సువాడ ఏరియా ఆస్పత్రి లో అగ్ని ప్రమాదం జరిగింది. అపరేషన్ థియేటర్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చేలరేగాయి. సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలర్పివేసారు. అగ్ని ప్రమాదం నేపధ్యంలో రోగులను పై అంతస్తు నుంచి గ్రౌండ్ ఫ్లోర్ లోకి తరలించారు.

# సెల్ఫీ వీడియో తీసుకొని వ్యక్తి ఆత్మహత్య

మహబూబాబాద్ సెల్ఫీ వీడియో తీసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు కేసముద్రం మండలం వెంక్యా తండాకు చెందిన బానోత్ అశోక్ (24). ప్రసవానికి పుట్టింటికి వెల్లిన తనబార్య తిరిగి కాపురానికి రావడంలేదని. కుమారుడిని కూడా చూపించడంలేదని బాధ పడ్డాడు. అత్తింటివారి వేధింపులు, హేళనలతో మనస్థాపం చెందానని ఆరోపిస్తూ సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మూడు రోజుల కిందట జరిగిన ఈ సంఘటన ఆసుపత్రిలో చికిత్స పొందుతు గురువారం మృతి చెందాడు. సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కేసముద్రం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

ఖమ్మం ఖమ్మం జిల్లా కొనిజర్ల పోలీస్ స్టేషన్ సమీపంలో కారును లారీ ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరొకరికి పరిస్థితి విషమంగా వుంది. కారులో వెళుతున్నపారుపల్లి రాజేష్, పారుపల్లి సుజాత, పారుపల్లి ఆశిక్ సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందారు. పెద్ద కుమారుడు పారుపల్లి దివిజిత్ పరిస్థితి విషమనీగా వుంది. వైరా మండలంలోని విప్పలమడక గ్రామానికి చెందిన వీరు గత కొంతకాలంగా హైదరాబాదులోనే ఉంటున్నారు. సొంత గ్రామానికి వెళుతుండగా గురువారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది.

# ఐపీఎల్-2023 సమయంలోనూ డ్యూక్ బాల్స్‌తో ప్రాక్టీస్ చేశాం.. ఎందుకంటే..



"ఐపీఎల్ ఆడుతున్న సమయంలోనూ మేము రెడ్‌బాల్‌తో ఎలా బౌలింగ్ చేయాలన్న అంశంపై చర్చించాం. మా దగ్గర రెడ్‌బాల్స్ ఉండేవి.అప్పుడప్పుడు మేము వాటితో ప్రాక్టీస్ చేసేవాళ్లం. వీలు దొరికినప్పుడల్లా నెట్స్‌లో కసరత్తులు చేసేవాళ్లం.నిర్విరామంగా రెండేసి నెలల పాటు పరిమిత ఓవర్ల క్రికెట్ ఆడి వెంటనే టెస్టు ఫార్మాట్‌కు మారడం అంటే కొంచెం కష్టమే. మానసికంగా సిద్ధపడితేనే ఒత్తిడి అధిగమించగలం" అని టీమిండియా స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ పేర్కొన్నాడు.ఐపీఎల్-2023 సమయం నుంచే ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు సిద్ధమయ్యే పనిలో పడ్డామని వెల్లడించాడు. కాగా టీమిండియా- ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు అర్హత సాధించిన విషయం తెలిసిందే. బోర్డర్- గావస్కర్ ట్రోఫీ-2023లో ఆసీస్‌ను మట్టికరిపించిన భారత్.. కంగారూలతో పాటు తుదిమెట్టుపై అడుగుపెట్టింది.ఈ క్రమంలో జూన్ 7-11 మధ్య ఇంగ్లండ్ వేదికగా టీమిండియా- ఆసీస్ ఐసీసీ ట్రోఫీ కోసం పోటీపడనున్నాయి. ఈ నేపథ్యంలో అక్షర్ పటేల్ ఐసీసీతో మాట్లాడుతూ ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. ఐపీఎల్ సందర్భంగా డ్యూక్ బాల్స్‌తో ప్రాక్టీస్ చేసినట్లు తెలిపాడు."ఐపీఎల్ సమయంలో మేము డ్యూక్ బాల్స్ ఆర్డర్ చేశాం. వాటితో ప్రాక్టీస్ చేశాం. మ్యాచ్ జరిగేది ఇంగ్లండ్‌లో! కాబట్టి డ్యూక్ బంతులతో ఆడటం అలవాటు చేసుకోవాలని ఇలా చేశాం. నిజానికి వైట్ బాల్ నుంచి రెడ్ బాల్‌కు మారడం.. ఎస్‌జీ బాల్స్ నుంచి డ్యూక్ బాల్స్‌కు మారడం వంటిదే.అయితే, ఇలాంటి సమయాల్లోనే మన నైపుణ్యాలకు పదునుపెట్టాల్సి వస్తుంది. ప్రణాళికలు పక్కాగా అమలు చేయగలగాలి. ఎలాంటి బాల్ అయినా సరే.. సరైన లైన్ అండ్ లెంగ్త్‌తో బౌలింగ్ చేయగలగాలి. డబ్ల్యూటీసీ ఫైనల్ ఇంగ్లండ్‌లో జరుగబోతోంది. భారత్‌తో పోల్చుకుంటే అక్కడ పిచ్ పరిస్థితులు భిన్నంగా ఉంటాయి" అని అక్షర్ పటేల్ వ్యాఖ్యానించాడు.కాగా భారత్ వేదికగా జరిగిన బీజీటీ-2023లో బంతి కంటే కూడా బ్యాట్‌తోనే అక్షర్ రాణించాడు. ఆసీస్‌తో ఈ టెస్టు సిరీస్‌లో 264 పరుగులు సాధించాడు. ఉస్మాన్ ఖవాజా(333), విరాట్ కోహ్లి (297) తర్వాతి స్థానంలో నిలిచాడు.

డ్యూక్ బాల్స్..1760లో డ్యూక్ కుటుంబం క్రికెట్ ఎక్విప్‌మెంట్ తయారు చేసే కంపెనీని ప్రారంభించింది. 1987లో ఈ కంపెనీని భారత వ్యాపారవేత్త దిలీప్ జజోడియా కొనుగోలు చేశారు. ఈ కంపెనీ తయారు చేసే బాల్స్ డ్యూక్ బాల్స్‌గా పేరొందాయి. వీటిని ఇంగ్లండ్, వెస్టిండీస్, ఐర్లాండ్‌లలో ఉపయోగిస్తారు. ఎస్‌జీ బాల్‌ను బారత్‌లో వాడతారు.

# కొత్త ట్విస్ట్.. పాక్ లేకుండానే టోర్నీ నిర్వహణ!




ఆసియా కప్ 2023 విషయమై ప్రస్తుతం భారత్-పాకిస్థాన్ మధ్య సయోధ్య కుదిరేలా సూచనలు కనిపించడం లేదు. ఆసియా కప్‌ను హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించి తమ పంతం నెగ్గించుకోవాలని చూసిన పీసీబీకి చుక్కెదురైనట్లు తెలుస్తోంది.హైబ్రిడ్ మోడ్ ప్రకారం పాక్‌లో కొన్ని మ్యాచ్‌లు.. భారత్ ఆడే మ్యాచ్‌లను దుబాయ్‌లో నిర్వహించాలని పీసీబీ భావించింది. కానీ హైబ్రిడ్ మోడ్‌కు బీసీసీఐ అంగీకరించలేదని.. ఆ సమయంలో దుబాయ్‌లో వేడి ఎక్కువగా ఉంటుందని.. ఆటగాళ్లు తట్టుకోలేరని ఏసీసీకి బీసీసీఐ వివరించినట్లు సమాచారం. ఏసీసీలో భాగంగా ఉన్న ఇతర దేశాలు కూడా పాక్ ప్రతిపాదించిన హైబ్రిడ్ మోడ్‌కు ఒప్పుకోనట్లు తెలిసింది.దీంతో పాకిస్తాన్ లేకుండానే ఆసియా కప్ జరగనున్నట్లు తెలిసింది. రిపోర్ట్స్ ప్రకారం, టోర్నమెంట్‌కు అధికారిక హోస్ట్ అయిన పాకిస్థాన్ మినహా ఆసియా కప్ ఆడేందుకు ఏసీసీ సభ్యులందరూ అంగీకరించినట్లు తెలిసింది. పాకిస్థాన్ కాకుండా వేరే దేశంలో ఆసియా కప్ నిర్వహించేందుకు అంగీకరించినట్లు సమాచారం. కానీ పాకిస్థాన్ మాత్రం హైబ్రిడ్ మోడల్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. అందువల్ల పాకిస్థాన్ తన నిర్ణయాన్ని సడలించకపోతే ఈసారి పాక్ జట్టు లేకుండానే ఆసియాకప్ జరగనుంది.ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ) రాబోయే ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశంలో పాల్గొనే ఇతర దేశాలన్నీ శ్రీలంకలో ఆసియా కప్ ఆడేందుకు ఏకగ్రీవంగా అంగీకరించినట్లు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)కి స్పష్టమైన సందేశం పంపే అవకాశాలు ఉన్నాయి. అలాగే, శ్రీలంకలో ఆసియా కప్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి పాకిస్థాన్ కాకుండా ఇతర దేశాల నుంచి మద్దతు ఎక్కువగా ఉన్నందున ఏసీసీ నిర్ణయాన్ని అంగీకరించడం లేదా పూర్తిగా వైదొలగడం మినహా పాకిస్థాన్‌కు ఇప్పుడు వేరే మార్గం లేదు.ఒకవేళ ఈ ఈవెంట్‌లో పాకిస్థాన్ క్రికెట్ జట్టు పాల్గొనకపోతే భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్, నేపాల్‌లు శ్రీలంక వేదికగా ఆసియా కప్‌లో ఆడతాయి. అయితే ఇప్పుడు పాకిస్థాన్ హైబ్రిడ్ మోడల్‌ను భారత్ తిరస్కరిస్తే.. అక్టోబర్, నవంబర్‌లలో భారత్‌లో జరిగే వన్డే ప్రపంచకప్ నుంచి పాకిస్తాన్ వైదొలిగే అవకాశం ఉంది. అయితే ఇది పాకిస్తాన్‌కే నష్టం చేకూర్చే అవకాశం ఎక్కువగా ఉంది. ఇక ఆసియా కప్ సెప్టెంబర్ 2 నుంచి 17 వరకు జరిగే నిర్వహించే యోచనలో ఏసీసీ ఉంది.

# డబ్ల్యూటీసీ ఫైనల్.. రవీంద్ర జడేజాకు నో ఛాన్స్! కారణమిదే.. అశ్విన్ ఉంటే..



"రోహిత్ శర్మ టాపార్డర్ బ్యాటర్. నా జట్టుకు సారథి కూడా అతడే! రోహిత్ కెప్టెన్సీ అంటే నాకెంతో ఇష్టం.ఇక రోహిత్‌కు జోడీగా.. నాకు శుబ్‌మన్ రూపంలో మంచి ఆప్షన్ ఉంది. అయితే, తనకు నా జట్టులో ఇప్పుడే చోటివ్వడం కాస్త తొందరపాటు చర్య అవుతుంది.కాబట్టి నేను నా కంబైన్డ్ జట్టులో మరో ఓపెనర్‌గా ఉస్మాన్ ఖవాజాను ఎంచుకున్నా. ఇక మూడు, నాలుగు, ఐదో స్థానాలకు మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్, విరాట్ కోహ్లిలను ఎంపిక చేసుకుంటా.ఒకవేళ వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ ఇండియా లేదంటే ఉపఖండంలో జరిగితే ఆరో స్థానంలో రవీంద్ర జడేజాకు చోటిచ్చేవాడినేమో! కానీ ఇంగ్లండ్‌లో ఈ ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. కాబట్టి సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్‌కే నా మొదటి ప్రాధాన్యం.నా జట్టులో అతడే ఆల్‌రౌండర్. ఇక స్పిన్ బౌలర్‌గా రవిచంద్రన్ అశ్విన్‌కు ఎనిమిదో స్థానంలో చోటిస్తాను. లోయర్ ఆర్డర్‌లో అతడు చక్కగా బ్యాటింగ్ చేయగలడు.ఇక తొమ్మిదో ఆటగాడిగా ప్యాట్ కమిన్స్, పదో స్థానంలో మిచెల్ స్టార్క్, పదకొండో ఆటగాడిగా మహ్మద్? షమీకి నా జట్టులో చోటు కల్పిస్తా. జస్‌ప్రీత్ బుమ్రా లేడు కాబట్టి నేను షమీ వైపే మొగ్గు చూపుతా" అని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాసిర్ హుసేన్ అన్నాడు.జడ్డూకు చోటు లేదుఇంగ్లండ్ వేదికగా టీమిండియా- ఆస్ట్రేలియా మధ్య డబ్ల్యూటీసీ ఫైనల్-2023కి ముహూర్తం ఖారారైన విషయం తెలిసిందే. జూన్ 7-11 వరకు ఈ మెగా టెస్టు జరుగనుంది. ఈ నేపథ్యంలో నాసిర్ హుసేన్ భారత్- ఆసీస్ ఆటగాళ్లతో కూడిన ప్లేయింగ్ లెవన్‌ను ఎంపిక చేసుకున్నాడు.అయితే, బోర్డర్- గావస్కర్ ట్రోఫీ-2023లో అద్భుతంగా రాణించిన టీమిండియా స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాకు మాత్రం చోటివ్వలేదు. మ్యాచ్ ఇంగ్లండ్‌లో కాబట్టి.. జడ్డూకు బదులు మరో స్పిన్ ఆల్‌రౌండర్ అశ్విన్ వైపే మొగ్గుచూపాడు.కాగా భారత్‌లో జరిగిన బీజీటీ-2023లో స్పిన్నర్లు అశ్విన్, జడేజా కలిపి 47 వికెట్లు కూల్చగా.. ఆసీస్ స్టార్ స్పిన్నర్ నాథన్ లియోన్, యువ సంచలనం టాడ్ మర్ఫీ ఒక్కొక్కరు 36 వికెట్ల చొప్పున తమ ఖాతాలో వేసుకున్నారు. ఇదిలా ఉంటే.. ఐపీఎల్-2023 ఫైనల్లో గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో విన్నింగ్ షాట్ ఆడిన జడేజా.. చెన్నై సూపర్‌కింగ్స్‌ను విజేతగా నిలిపిన విషయం తెలిసిందే. ఇక బీజీటీలో అశ్విన్‌తో కలిసి జడ్డూ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్న విషయం విదితమే.డబ్ల్యూటీసీ ఫైనల్-2023కి నాసిర్ హుసేన్ ఎంచుకున్న కంబైన్డ్ ప్లేయింగ్ 11:రోహిత్ శర్మ (కెప్టెన్), ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్, విరాట్ కోహ్లి, కామెరాన్ గ్రీన్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, మహ్మద్ షమీ.

## ఫామ్‌లో ఉన్నాడు.. రికార్డులు బద్దలు కొట్టడం కష్టమేమి కాదు

అజింక్యా రహానే కొన్నేళ్లుగా టీమిండియా తరఫున టెస్టు మ్యాచ్‌లు మాత్రమే ఆడుతూ వచ్చాడు. గతేడాది సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్‌లో దారుణ వైఫల్యం తర్వాత రహానే జట్టులో చోటు కోల్పోయాడు.అయితే రహానే పెద్దగా ఏం బాధపడలేదు. ఏదో ఒకరోజు అవకాశం తనను వెతుక్కుంటూ వస్తుందని భావించాడు. అయితే ఐపీఎల్‌ను అందుకు మూలంగా మార్చుకున్నాడు. ఈ సీజన్‌లో సీఎస్‌కే తరఫున ఆడిన రహానే ఎవరు ఊహించని రీతిలో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. ఆరంభంలో ఒకటి రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న రహానే.. ఆ తర్వాత వరుసగా 14 మ్యాచ్‌లాడి 172.49 స్ట్రైక్‌రేట్‌తో 326 పరుగులు సాధించాడు.ఇందులో రెండు అర్ధసెంచరీలు ఉన్నాయి.ఈ ప్రదర్శన రహానేను తిరిగి టీమిండియా జట్టులోకి ఎంపికయ్యేలా చేసింది.

# భరత్ వద్దు.. అతడే బెటర్ ఆప్షన్..!




భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య ఓవల్ మైదానం వేదికగా జూన్ 7 నుంచి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2021-23 ఫైనల్ మ్యాచ్ ప్రారంభంకానున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఇరు జట్లు ఎలా ఉండాలో విశ్లేషకులు ఇప్పటి నుంచే అంచనా వేయడం మొదలుపెట్టారు. తాజాగా ఆసీస్ బ్యాటింగ్ దిగ్గజం రికీ పాంటింగ్.. టీమిండియా ఎలా ఉండాలో తన అభిప్రాయాన్ని బయటపెట్టాడు.మెజారిటీ విశ్లేషకులు టీమిండియా ఎలా ఉండాలని అనుకున్నారో, పాంటింగ్ సైతం అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. అయితే వికెట్ కీపర్ విషయంలో మాత్రం పాంటింగ్ కాస్త భిన్నంగా స్పందించాడు. కేఎస్ భరత్‌తో పోలిస్తే ఇషాన్ కిషన్ బెటర్ ఆప్షన్ అవుతాడని అభిప్రాయపడ్డాడు. రోహిత్, గిల్ ఓపెనింగ్ స్థానాల్లో ఎలాగూ ఫిక్స్ అయ్యారు కాబట్టి, ఆరో స్థానంలో ఇషాన్ బెటర్ ఛాయిస్ అవుతాడని అన్నాడు.ఓవల్ పిచ్ బ్యాటింగ్‌తో పాటు స్పిన్నర్లకు అనుకూలంగా ఉండనున్న నేపథ్యంలో యాజమాన్యం సైతం ఇషాన్ పేరునే పరిశీలిస్తే ఉపయోగకరంగా ఉంటుందని తెలిపాడు. వేగంగా ఆడటం ఇషాన్‌కు అదనంగా కలిసొచ్చే అంశమని అన్నాడు.భారత తుది జట్టు(అంచనా): రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, చతేశ్వర్ పుజారా, విరాట్ కోహ్లి, అజింక్యా రహానే, ఇషాన్ కిషన్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, ఉమేశ్ యాదవ్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్

# తండ్రికి ఇచ్చిన మాట కోసం సచిన్ ఏం చేశాడంటే..?



ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం (మే 31) సందర్భంగా ముంబైలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు.కెరీర్ ప్రారంభంలో పొగాకు ఉత్పత్తుల ప్రమోషన్స్ కోసం భారీ ఆఫర్లు వచ్చాయని, పొగాకు ఉత్పత్తులకు ప్రచారం చేయనని తన తండ్రికి ఇచ్చిన మాట కోసం వాటిని తిరస్కరించానని సచిన్ చెప్పుకొచ్చారు.పొగాకు కంపెనీలు తమ తరఫున ప్రచారం చేయమని బ్లాంక్ చెక్‌లు ఇచ్చేవారని, అయినా ఏ రోజు వారికి ఓకే చెప్పలేదని తెలిపారు. తన సహచరుల్లో చాలామంది బ్యాట్‌పై పొగాకు ఉత్పత్తుల (సిగరెట్) స్టిక్కర్లు అంటించుకుని ప్రచారం చేసే వారని, తాను కెరీర్ ఆరంభంలో రెండేళ్ల పాటు ఏ అడ్వర్టైజ్‌మెంట్ స్టిక్కర్‌ను తన బ్యాట్‌పై అంటించుకోలేదని తెలిపారు.తన తండ్రి తాను ప్రజలకు రోల్ మోడల్‌గా ఉండాలని కోరుకున్నారని.. నేను చేసే ప్రతి పనిని వారు అనుకరించే ప్రయత్నం చేస్తారని ఆయన చెప్పారని, అందుకే పొగాకు ఉత్పత్తుల ప్రచారానికి దూరంగా ఉంటున్నానని పేర్కొన్నారు. తన తండ్రికి ఇచ్చిన మాటకు నేటికీ కట్టుబడి ఉన్నానని.. మున్ముందు కూడా పొగాకు ఉత్పత్తులకు ఎట్టి పరిస్థితుల్లో ప్రచారం చేయనని సచిన్ స్పష్టం చేశారు.

# ఆసీస్ అంటే పూనకాలే! వాళ్ల దృష్టి మొత్తం ఈ ఇద్దరిపైనే: ఆస్ట్రేలియా దిగ్గజం



పొట్టి ఫార్మాట్ క్రికెట్? పండుగ ఐపీఎల్-2023 ముగిసింది.దాదాపు రెండు నెలల పాటు క్యాష్ రిచ్ లీగ్ ఫీవర్‌తో ఊగిపోయిన అభిమానులకు.. క్రికెట్‌లోని అసలైన మజా అందించేందుకు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ రూపంలో మరో మెగా ఫైట్‌కు రంగం సిద్ధమైంది.ఇంగ్లండ్ వేదికగా జూన్ 7న మొదలుకానున్న డబ్ల్యూటీసీ ఫైనల్లో టీమిండియా- ఆస్ట్రేలియా అమీతుమీ తేల్చుకోనున్నాయి. ప్రఖ్యాత ఓవల్ మైదానంలో జూన్ 11 వరకు నిర్వహించనున్న ఈ టెస్టు మ్యాచ్‌కు జూన్ 12 రిజర్వ్ డేగా నిర్ణయించారు.ఈ క్రమంలో ఇప్పటికే బీసీసీఐ, క్రికెట్ ఆస్ట్రేలియా.. 15 మందితో కూడిన జట్లను ఖరారు చేశాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే టీమిండియా, ఆసీస్ మాజీ క్రికెటర్లు తుది జట్లపై అంచనాలు వేస్తుండగా.. ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ రిక్కీ పాంటింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.డబ్ల్యూటీసీ ఫైనల్లో టీమిండియాకు విరాట్ కోహ్లి, ఛతేశ్వర్ పుజారా కీలకంగా మారనున్నారని పేర్కొన్నాడు. ఆస్ట్రేలియా దృష్టి మొత్తం ఈ ఇద్దరిపైనే ఉంటుందని, వారిని త్వరగా పెవిలియన్‌కు పంపే వ్యూహాలతో ముందుకు వస్తుందని రిక్కీ పాంటింగ్ అభిప్రాయపడ్డాడు. కాగా టీమిండియా నయావాల్ పుజారాకు ఆస్ట్రేలియా మీద మెరుగైన రికార్డు ఉంది. ఆసీస్‌తో ఆడిన 24 టెస్టుల్లో ఈ రైట్‌హ్యాండ్ బ్యాటర్ 2033 పరుగులు సాధించాడు. ఇందులో ఏకంగా ఐదు సెంచరీలు ఉండటం విశేషం.మరోవైపు.. రన్‌మెషీన్ విరాట్ కోహ్లి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సంప్రదాయ క్రికెట్‌లో ఆసీస్‌తో 24 మ్యాచ్‌లలో కోహ్లి 1979 పరుగులు చేశాడు. ఆసీస్‌పై అతడి అత్యధిక స్కోరు 186. స్వదేశంలో ఇటీవల జరిగిన బోర్డర్- గావస్కర్ ట్రోఫీ-2023 సందర్భంగా కోహ్లి సెంచరీతో మెరిశాడు.ఇక అంతర్జాతీయ క్రికెట్‌లో మొత్తంగా 75 సెంచరీలు నమోదు చేసిన విరాట్ కోహ్లి.. ఐపీఎల్-2023లో వరుసగా రెండు శతకాలు బాది ఫుల్‌జోష్‌లో ఉన్నాడు. టీ20 క్రికెట్‌లో సత్తా చాటిన అతడు.. టెస్టుల్లోనూ రాణించేందుకు నెట్స్‌లో చెమటోడుస్తున్నాడు.ఈ నేపథ్యంలో ఐసీసీ రివ్యూ షోలో రిక్కీ పాంటింగ్ మాట్లాడుతూ.. "ఆస్ట్రేలియా జట్టు ఎక్కువగా విరాట్ గురించే చర్చిస్తుంది. అతడిని ఎలా అవుట్ చేయాలన్న అంశంపై దృష్టి సారిస్తుందనడంలో సందేహం లేదు.అదే విధంగా పుజారా గురించి కూడా మాట్లాడుకుంటారు. ఈ ఇద్దరిని త్వరగా పెవిలియన్‌కు పంపాలనే యోచనలో ఉంటారు. ఆస్ట్రేలియా మీద పుజారాకు మంచి రికార్డు ఉంది. నిజానికి ఓవల్ పిచ్ కూడా ఆసీస్ పిచ్‌లలాగే ఉండే అవకాశం ఉంది. కాబట్టి వాళు అందుకు తగ్గట్లు ప్రణాళికలు రచిస్తారు" అని పేర్కొన్నాడు.ఆస్ట్రేలియా టెస్ట్ జట్టు:పాట్ కమిన్స్ (కెప్టెన్), వార్నర్, ఉస్మాన్ ఖ్వాజా, లబుషేన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, అలెక్స్ క్యారీ, మిచెల్ స్టార్క్, హాజల్‌వుడ్, నాథన్ లయన్, టాడ్ మర్ఫీ, స్కాట్ బోలాండ్, కామెరాన్ గ్రీన్, మార్కస్ హారిస్, ఇంగ్లిస్.టీమిండియా:రోహిత్ శర్మ (కెప్టెన్), శుబ్‌మన్ గిల్, ఛతేశ్వర్ పుజారా, విరాట్ కోహ్లి, అజింక్య రహానే, కేఎస్ భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్, ఉమేష్ యాదవ్, జయదేవ్ ఉనాద్కట్, ఇషాన్ కిషన్.స్టాండ్ బై ప్లేయర్లు: సూర్యకుమార్ యాదవ్, యశస్వి జైశ్వాల్, ముకేశ్ కుమార్.

# మచ్చలేని చర్మం, మెరిసే జుట్టు సొంతమవ్వాలంటే.. చెరుకు రసం వాడాల్సిందే!



అందం, ఆరోగ్యం అంటే ఇష్టం లేని వారు ఎవరు ఉంటారు. మనం ఏ చేసినా ఈ రెండింటి కోసమే. అయితే మనం తీసుకునే చాలా ఆహారాల వల్ల మనం అందం, ఆరోగ్యాన్ని బాగు చేసుకోవచ్చు. ముఖ్యంగా మచ్చలేని చర్మం కావాలన్నా, మెరిసే జుట్టు కావాలన్నా చెరుకు రసం తాగాల్సిందేనని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల చర్మం, జుట్టు కాంతివంతంగా తయారవుతుందట. కేవలం తాగడమే కాదండోయ్ చర్మంపై, జుట్టుపై రాసుకుంటూ మసాజ్ చేయడం వల్ల మరిన్ని అద్భుత ఫలితాలను అందుకోవచ్చని చెబుతున్నారు. ఈ మధ్య చెరుకు రసంతో అనేక ఉత్పత్తులను తయారు చేస్తున్నారుట. కాస్మొటిక్ రంగంలో చెరుకు రసానికి ఉన్న డిమాండ్ గణనీయంగా పెరిగిపోయింది. ఫేస్ మాస్కుల నుంచి హెయిర్ ట్రీట్ మెంట్ లు, హైడ్రేటింగ్ చేయడం వరకు దీన్ని వాడుతున్నారట. అయితే చెరుకు రసం వాడడం వల్ల కలిగే ఉపయోగాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. ఫేషియల్ చేయించుకున్నారా? తర్వాత ఏం చేయాలో, ఏం చేయకూడదో తెలుసా? మొటిమలు, మచ్చలను తొలగిస్తుంది: చెరుకు రసంలోని యాంటీమైక్రోబయల్ లక్షణాలు మొటిమలను కలిగించే బ్యాక్టీరియాను ఎదుర్కోవడంలో ప్రభావవంతంగా పని చేస్తాయి. చెరకులో ఉండే ఆల్ఫా హైడ్రాక్సీ యాసిడ్లు.. చర్మంపై పేరుకుపోయిన బ్యాక్టీరియాను తొలగిస్తుంది. అలాగే సెబమ్ ను కూడా మాయం చేస్తుంది. చెరుకు రసంలో ఉండే సహజ ఆమ్లాలు రంధ్రాలను అన్‌క్లాగ్ చేయడం, అదనపు నూనె ఉత్పత్తిని తగ్గించడం, బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్ వంటివి ఏర్పడకుండా నిరోధించడంలో ముందుటాయి. 2. తేమ మరియు హైడ్రేట్: చెరకు రసం చర్మానికి అద్భుతమైన సహజ మాయిశ్చరైజర్ గా పని చేస్తుంది. ఇందులోని అధిక గ్లైకోలిక్ యాసిడ్ కంటెంట్ తేమను నిలుపుకోవడంలో సహాయపడుతుంది. చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే చర్మం పొడి బారకుండా చేస్తుంది. రెగ్యులర్ అప్లికేషన్ ఫ్లాకీ స్కిన్, డల్‌నెస్, రఫ్ ప్యాచ్‌ల వంటి సమస్యలను ఎదుర్కోవడంలోనూ సహాయపడుతుంది. 3. వృద్ధాప్యాన్ని ఆలస్యం చేస్తుంది: చెరకు రసంలో ప్రొటీన్లు, మినరల్స్, ఐరన్, జింక్, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు ఫ్రీ రాడికల్ డ్యామేజీని నివారిస్తుంది. చెరకు రసంలో ఉండే విటామిన్ ఏ, సీలు ఆక్సీకరణ ఒత్తిడిని నివారిస్తాయి. ఇది మొహంపై ఏర్పడే గీతలు, ముడతలు, వయస్సు పెరుగుతున్నట్లుగా వచ్చే మచ్చల రూపాన్ని తగ్గించడంలో సహాయ పడుతుంది. యవ్వన మరియు ప్రకాశవంతమైన ఛాయను ప్రోత్సహిస్తుంది. 4. గాయాలను నయం చేస్తుంది: చెరకు రసంలో గాయం నయం చేసే గుణాలు ఉన్నాయి. ఇది రికవరీ ప్రక్రియను వేగవంతం చేయడంలో సహాయ పడుతుంది. విటామిన్ సీ తో సహా చెరకు రసంలో ఉండే సహజ యాంటీఆక్సిడెంట్లు మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు వాపును తగ్గించడంలో, కణజాలాన్ని బాగు చేయడంకో కీలక పాత్ర పోషిస్తాయి. ఏవైనా చిన్న దెబ్బలు తగినా, చర్మం కట్ అయినా, గాయాలు లేదా చర్మపు చికాకులను తగ్గించుకునేందుకు చెరకు రసాన్ని వాడొచ్చు. నేరుగా గాయాలపై చెరుకు రసాన్ని పూస్తే ఫలితం ఉంటుంది. 5. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుతుంది: చెరకు రసం జుట్టును హైడ్రేట్ చేస్తుంది. అలాగే కండిషన్ చేస్తుంది. చుండ్రుతో పోరాడటానికి సహాయ పడుతుంది. జుట్టు పెరుగుదలను కూడా ప్రోత్సహిస్తుంది. చెరకు రసంలో ఉండే విటామిన్లు, ఖనిజాలు, అమైనో ఆమ్లాలు వంటి పోషకాలు జుట్టు కుదుళ్లకు అవసరమైన పోషణను అందిస్తాయి. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో చెరుకు రసం ముఖ్య పాత్ర పోషిస్తుంది. జుట్టు తంతువులకు షైన్, మృదుత్వాన్ని ఇస్తుంది. చెరకు రసంలో ఉండే సహజ ఆమ్లాలు స్కాల్ప్ యొక్క జూఊ స్థాయిని సమతుల్యం చేయడంలో సహాయ పడతాయి.

# ఫేషియల్ చేయించుకున్నారా? తర్వాత ఏం చేయాలో, ఏం చేయకూడదో తెలుసా?



అందంగా కనిపించడాని చాలా మంది ఫేషియల్ చేయించుకుంటారు. పింపుల్స్, మచ్చలు తొలగిపోయి చర్మం ప్రకాశవంతంగా మెరిసిపోవడానికి రకరకాల ఫేషియల్స్ చేయించుకుంటారు. ఫేషియల్ వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అయితే ఫేషియల్ చేయించుకున్న తర్వాత తెలియక చేసే కొన్ని పొరపాట్ల వల్ల చర్మం తిరిగి కాంతిహీనంగా మారుతుంది. అందుకే ఫేషియల్ చేయించుకున్న తర్వాత ఏం చేయాలో, ఏం చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం. ఫేషియల్ ప్రయోజనాలు: ముఖంపై చర్మాన్ని ఫేషియల్స్ రిలాక్స్‌గా, రిఫ్రెష్‌గా, మెరిసేలా చేస్తాయి. ఫేషియల్ ముఖంపై ఉన్న చర్మానికి రక్త ప్రసరణను, శోషరస ప్రసరణను మెరుగుపరుస్తుంది. చర్మంలోకి పోషకాలు చొప్పించి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఫేషియల్స్‌లో చాలా రకాలు ఉంటాయి. యాక్నే తగ్గించడం నుండి చర్మాన్ని ప్రకాశవంతం చేయడానికి రకరకాల ఫేషియల్స్ మార్కెట్ లో అందుబాటులో ఉంటాయి. మచ్చలేని చర్మం, మెరిసే జుట్టు సొంతమవ్వాలంటే.. చెరుకు రసం వాడాల్సిందే! ఫేషియల్స్ చర్మం కింద రక్త ప్రవాహాన్ని ప్రసరింపజేయడం ద్వారా చర్మ కణాలను పునరుజ్జీవింపజేయడంలో సహాయపడతాయి. ఇది శోషరస వ్యవస్థ వల్ల ఏర్పడే ఉబ్బరాన్ని, ద్రవాలను తగ్గిస్తుంది. మెరుగైన రక్త ప్రసరణ వల్ల చర్మం నుండి టాక్సిన్స్ తొలగిపోతాయి. అలాగే పోషకాలు, ప్రోటీన్లు, ఆక్సిజన్ అందిస్తాయి. ఫేషియల్ చేయించుకున్న తర్వాత ఏం చేయాలంటే.. 1. హైడ్రేటెడ్‌గా ఉండాలి: పుష్కలంగా నీరు తాగాలి. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవాలి. దీని వల్ల చర్మం తేమగా ఉంటుంది. మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది. నాణ్యమైన యాంటీ ఆక్సిడెంట్లు తీసుకోవాలి. ఫేషియల్ చేయించుకున్న తర్వాత ముఖం ఎర్రగా మారినా, దురద, మొటిమలు వంటి అలెర్జీలు వచ్చినా వెంటనే వైద్యులను సంప్రదించాలి. 2. సున్నితమైన క్లెన్సర్ వాడాలి: చర్మంపై పేరుకుపోయిన దుమ్ము ధూళిని, మృతకణాలను తొలగించడానికి సున్నితమైన క్లెన్సర్ వాడాలి. ఏదైనా క్లెన్సర్ వాడే ముందు పరీక్షించుకోవాలి. 3. చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయాలి: ఫేషియల్ తర్వాత చర్మం పొడిబారినట్లుగా, సున్నితంగా మారవచ్చు. తేమను తిరిగి పొందడానికి మాయిశ్చరైజర్ రాసుకోవాలి. 4. సన్‌స్క్రీన్ రాసుకోవాలి: ఫేషియల్ తర్వాత సన్‌స్క్రీన్ రాసుకోవడం మర్చిపోవద్దు. సన్‌స్క్రీన్ రాసుకోవడం వల్ల సూర్యుడి హానికరమైన యూవీ కిరణాల నుండి చర్మానికి రక్షణ లభిస్తుంది. కనీసం ాఖఈ-30 ఉన్న సన్‌స్క్రీన్ ఎంచుకోవడం మర్చిపోవద్దు. ఫేషియల్ చేయించుకున్న తర్వాత ఏం చేయకూడదంటే.. 1. చర్మాన్ని వేడికి దగ్గరగా ఉంచడం: ఫేషియల్ చేసిన వెంటన అధిక వేడి లేదా చెమట కలిగించేలా వేడి ప్రాంతాల్లో ఉండకూడదు. స్టీమ్ బాత్, హాట్ వాటర్, ఎండలోకి వెళ్లడం లాంటివి చేయకూడదు. ఇలా చేయడం వల్ల చర్మం ఎర్రగా మారుతుంది. చికాకు కలిగిస్తుంది. 2. ముఖ వెంట్రుకలను వాక్సింగ్ చేయడం: ముఖంపై ఉన్న వెంట్రుకలను తొలగించడానికి వాక్సింగ్ చేయాలనుకుంటే ఫేషియల్ చేయించుకోవడానికి రెండు, మూడు రోజుల ముందు వాక్సింగ్ చేయించుకోవడం మంచిది. ఫేషియల్ ద్వారా చర్మం లోతుగా ఎక్స్‌ఫోలియేట్ అవుతుంది. ఇలాంటప్పుడు వాక్సింగ్ చేస్తే చర్మ రంధ్రాల్లోకి బ్యాక్టీరియా చేరుతుంది. 3. ముఖాన్ని తాకడం: చాలా మంది ముఖాన్ని తాకుతుంటారు. ఎక్కడెక్కడో ముట్టుకున్న తర్వాత అవే చేతులతో ముఖాన్ని తాకడం ద్వారా చేతులకు ఉండే మురికి, బ్యాక్టీరియా ముఖంపైకి చేరతాయి. దీని వల్ల చర్మంపై మచ్చల్లాంటివి ఏర్పడతాయి. 4. వెంటనే మేకప్ వేయడం: ఫేషియల్ చేయడం ద్వారా చర్మం లోతుగా ఎక్స్‌ఫోలియేట్ అవుతుంది. వెంటనే మేకప్ వేయడం, కాస్మోటిక్స్ వాడటం వల్ల అవి చర్మ రంధ్రాల్లోకి వెళ్తాయి. దీని వల్ల చికాకు కలుగుతుంది. మొటిమలు రావడానికి కారణం అవుతుంది. 5. కెమికల్ పీల్స్ వాడటం: ఫేషియల్ తర్వాత వెంటనే కెమికల్ పీల్స్ వాడటం ఎట్టిపరిస్థితుల్లోనూ మంచిది కాదు. దీని వల్ల చర్మ సమస్యలు రావొచ్చు.

# మహిళలు రాత్రుళ్లు జుట్టు విరబోసి ఎందుకు పడుకోవద్దో తెలుసా?

మహిళలు జుట్టు విరబోసుకోవద్దని హిందూ సాంప్రదాయం చెబుతోంది. అలాగే స్త్రీలు రాత్రి సమయంలో పడుకునేటప్పుడు జుట్టు విరబోసుకోవద్దని శాస్త్రాలు చెబుతున్నాయి. రాత్రిపూట జడ వేసుకోకుండా లూజ్ గా వదిలేసి పడుకోవడం వల్ల పలు సమస్యలు ఎదురవుతాయని అంటారు. హిందూ సాంప్రదాయాల ప్రకారం రాత్రి సమయంలో మహిళలు జుట్టు లూజ్ గా వదిలేసి పడుకుంటే దుష్ట శక్తుల ప్రభావం పడుతుందని చెబుతారు. రాత్రిపూట జుట్టు వదులుగా ఉంచి పడుకోవడం వల్ల కలిగే దుష్ప్రభవాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఈ రోజు ఈ రాశుల వారికి ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువ... ఈ రోజుల్లో మహిళలు, అమ్మాయిలు జుట్టు విప్పుకోవడం ఫ్యాషన్ గా చూస్తున్నారు. ప్రత్యేక దుస్తులపైకి ఓపెన్ హెయిర్ స్టైల్ ఫ్యాషన్ ట్రెండ్ అయిపోయింది. వెవీ హెయిర్, కర్లీ హెయిర్ అంటూ వివిధ రకాల ఓపెన్ హెయిర్ స్టైల్స్ ట్రై చేస్తున్నారు. ఆఫీసుకు, కాలేజీలకు, పార్టీలకు, ఫంక్షన్లకు జుట్టు కట్టుకోకుండా స్టైల్ చేస్తున్నారు. రాత్రుళ్లు కూడా జుట్టు విరబోసుకుని పడుకుంటారు కొంతమంది. కానీ ఇలా వెంట్రుకలను జడ వేసుకోకపోవడం సరికాదని వేదాలు చెబుతున్నాయి. రాత్రి పడుకునేటప్పుడు జుట్టు వేసుకోకపోతే ప్రతికూల ప్రభావం పడుతుందని సూచిస్తున్నాయి. ప్రతికూల శక్తుల ప్రభావం: రాత్రి సమయంలో ప్రతికూల శక్తులు, చెడు శక్తులు చురుకుగా ఉంటాయి. వదులైన జుట్టు ఈ ప్రతికూల శక్తులను ఆకర్షిస్తుంది. వదులుగా ఉన్న వెంట్రుకలు ఒకదానికొకటి రాపిడి జరిగి రాజ-త ఆధిపత్య శక్తి ప్రవాహం సృష్టించబడుతుంది. ఈ ఎనర్జీని ప్రతికూల శక్తులు ఆకర్షించుకుంటాయి. దీని వల్ల శరీరంలోకి ప్రతికూల శక్తులు ప్రవేశించి సమస్యలు తెచ్చిపెడతాయి. కుటుంబ సమస్యలు తలెత్తుతాయి: రాత్రి సమయంలో జుట్టు వదులుగా ఉంచుకుని పడుకుంటే కుటుంబ సమస్యలు వస్తాయని శాస్త్రాలు చెబుతున్నాయి. ఇలా నిద్రపోవడం వల్ల దంపతుల మధ్య సాన్నిహిత్యం దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నాయి. కలహాలు పెరిగి మానసిక ప్రశాంతత దూరం అవుతుందని చెబుతున్నాయి. ఈ రోజు ఆకస్మిక ధనలాభం మొత్తం ఈ 5 రాశుల వారికి నెల చివరి రోజు శుభప్రదం అవుతుంది నలుపు రంగు శనిని సూచిస్తుంది: నలుపు రంగు శనికి ఇష్టమైన రంగుగా పరిగణిస్తారు. రాత్రి పూట నల్లని జుట్టును వదులుగా ఉంచి పడుకుంటే శని ప్రభావం పడి జీవితంలో సమస్యలు వస్తాయని శాస్త్రాలు చెబుతున్నాయి. తలపెట్టిన పనులు పూర్తి కాక ఇబ్బందులు ఎదురవుతాయి. శాస్త్రీయ కారణాలు: శాస్త్రీయంగా కూడా రాత్రి పడుకునే సమయంలో జుట్టును వదులుగా ఉంచి పడుకోవద్దని వైద్య నిపుణులు చెబుతున్నారు. జుట్టు వదులుగా ఉంచి పడుకుంటే జుట్టుకు దిండుకు మధ్య ఘర్షణ ఏర్పడి జుట్టు రాలుతుందని సూచిస్తున్నారు. జుట్టు చిట్లిపోతుంది, చివర్లు చీలిపోతాయని అంటున్నారు. జుట్టు సమస్యలు రావొద్దంటే రాత్రి సమయంలో జడ వేసుకోవడం మంచి మార్గమని వైద్యులు చెబుతున్నారు. రాత్రి సమయంలో జుట్టు వదులుగా ఉంచడం వల్ల తలెత్తే సమస్యలు × హెయిర్ బ్రేకేజ్ × చివర్లు చీలిపోవడం × జుట్టు రాలడం × జుట్టు పెళుసుగా మారడం × జుట్టు పొడిగా మారి చిట్లిపోవడం × జుట్టు చిక్కులు పడటం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా ఈ వ్యాసాన్ని రాయడం జరిగింది. కచ్చితత్వానికి, విశ్వసనీయతకు ఎలాంటి హామీ ఇవ్వడం లేదు. ఈ వ్యాసానికి సంబంధించిన ఏ విషయాన్నీ నిర్ధారించడంలేదు. ఈ వ్యాసం ఉద్దేశం సమాచారం అందించడం మాత్రమే. ఏదైనా పాటించే ముందు సంబంధిత నిపుణుల సలహా తీసుకోగలరు.



# రెయిన్‌బో డైట్ అంటే ఏంటి? ఈ కొత్త డైట్ ట్రెండ్ ప్రయోజనాలు బోలెడు



రెయిన్‌బో కలర్ డైట్.. ఈ మధ్యకాలంలో బాగా ట్రెండ్ అవుతున్న డైట్ ఇది. దీని వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల వల్ల రెయిన్‌బో డైట్ బాగా ప్రాచుర్యం పొందింది. రెయిన్‌బో డైట్ లో రోజూ వివిధ రంగుల పండ్లు, కూరగాయలు తింటారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, శరీరానికి రోజూ కొన్ని సూక్ష్మ, స్థూల పోషకాలు అవసరం. ఆరోగ్యంగా ఉండటానికి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సమతుల్యమైన ఆహారం తినడం చాలా కీలకం. శరీరానికి కావాల్సిన అన్ని రకాల పోషకాలు దొరికేలా డైట్ ను సిద్ధం చేసుకోవడం ముఖ్యం. రెయిన్‌బో డైట్ తో అన్ని రకాల పోషకాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అలా ఈ డైట్ ట్రెండ్ ప్రజాదరణ పొందుతోంది. జంటిల్ మాన్స్ ఇది మీకోసమే! సంతృప్తికరమైన సెక్స్ లైఫ్ మరియు స్పెర్మ్ కౌంట్ పెరగడానికి 'ఇది' సరిపోతుంది! రెయిన్‌బో డైట్‌ను ఎలా ఫాలో అవ్వాలంటే..: ఎరుపు: ఆహారంలో రెడ్ కలర్ ను జోడించడానికి టమోటాలు, ఎర్రని క్యాప్సికం, స్ట్రాబెర్రీలు, పుచ్చకాయ వంటి ఆహారాలను డైట్ లో భాగం చేసుకోవాలి. ఈ రెడ్ కలర్ ఫుడ్స్ గుండె, మూత్ర నాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఆరెంజ్: క్యారెట్, ఆరెంజ్, స్వీట్ పొటాటో(చిలగడదుంప), ఆప్రికాట్‌లను ఆహారంలో చేర్చుకోవాలి. ఇవి శరీరంలో మంటను తగ్గిస్తాయి. ఆరెంజ్ కలర్ ఆహారాలు రోగనిరోధక వ్యవస్థకు కూడా మద్దతు ఇస్తాయి. పసుపు: పసుపు రంగు ఆహారాలు దృష్టిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. వివిధ రకాల క్యాన్సర్లను నివారిస్తాయి. పైనాపిల్స్, అరటిపండ్లు, పసుపు రంగు క్యాప్సికం, నిమ్మకాయలు వంటి పసుపు పండ్లు, కూరగాయలను రెయిన్‌బో డైట్ లో చేర్చుకోవచ్చు. పడకగదిలో మీరు గుర్రంలా పనిచేయాలంటే దీన్ని తాగండి 'ఆ' విషయంలో క్లైమాక్స్ అద్భుతంగా ఉంటుంది! ఆకుపచ్చ: బచ్చలికూర, బ్రొకలీ, అవకాడోలు, కివి, ఇతర ఆకు కూరలు రెయిన్‌బో డైట్ కి సరైనవి. ఆకుపచ్చ రంగు కూరలు గర్భంతో ఉన్న వారి ఆరోగ్యాన్ని మెరుగుపరుసతాయి. న్యూరల్ ట్యూబ్ డిఫెక్ట్స్ ను నివారిస్తుంది కాబట్టి అవి గర్భం దాల్చిన వారికి ఎంతో మేలు చేస్తాయి. బ్లూ, పర్పుల్: నీం, ఊదా రంగు కూరగాయలు, పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. బ్లూ బెర్రీస్, పర్పుల్ గ్రేప్స్, వంకాయ, పర్పుల్ క్యాబేజీలను రెయిన్‌బో డైట్ లో చేర్చుకోవచ్చు. తెలుపు: ఆహారంలో తెలుపు రంగును జోడించడం వల్ల ఎముకలు, దంతాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను మెయింటైన్ చేయడంలో సహాయపడుతుంది. కాలీఫ్లవర్, ఉల్లిపాయలు, వెల్లుల్లి, పుట్టగొడుగులు రెయిన్‌బో డైట్ లో చేర్చుకోవడానికి మంచి ఎంపికలు. వర్కవుట్స్‌కు ముందు ఉప్పు తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు రెయిన్‌బో డైట్ ఆరోగ్య ప్రయోజనాలు: రంగురంగుల పండ్లు, కూరగాయల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అలాగే కేలరీలు తక్కువగా ఉంటాయి. వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన బరువును నిర్వహించవచ్చు. వీటిని తినడం ద్వారా కడుపు నిండిన భావన కలిగి ఆకలి నియంత్రణలో ఉంటుంది. రంగురంగుల ఆహారం శరీరంలో ఫైటోకెమికల్స్ ను నింపుతుంది. ఇది రోగనిరోధక శక్తిని మెరుగు పరుస్తుంది. అలాగే వీటిల్లో కేలరీలు తక్కువ స్థాయిలో ఉంటాయి. ఇందులో పుష్కలంగా ఉండే ఫైబర్ వల్ల మలబద్ధకం సమస్య దూరమవుతుంది. అలాగే ప్రేగు ఆరోగ్యం మెరుగువడుతుంది. విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లతో నిండిన రంగురంగుల పండ్లు, కూరగాయలు చర్మ సౌందర్యానికి సహాయపడతాయి. ఇవి చర్మాన్ని మృదువుగా మార్చడంతో పాటు కాంతివంతం చేస్తాయి.

# గర్భిణీ మరియు పాలిచ్చే స్త్రీలకు పసుపు మంచిదా? అధ్యయనం ఏం చెబుతుందో తెలుసా?

ఔషధంలో మొక్కల ఆధారిత పదార్థాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. వీటిలో, పసుపును దాని ఔషధ గుణాల కోసం పురాతన కాలం నుండి ఉపయోగిస్తున్నారు. పసుపులో ఉండే కర్కుమిన్ అనే ప్రాథమిక కర్కుమినాయిడ్, కొత్త తల్లులతో సహా అన్ని వయస్సుల వారికి మరియు వైద్య పరిస్థితులకు అనేక ఆరోగ్య-ప్రమోద ప్రయోజనాలను కలిగి ఉంది. తల్లి పోషణ ఒక ముఖ్యమైన అంశం. ఎందుకంటే ఇది స్వల్ప మరియు దీర్ఘకాలిక సంతానం మరియు తల్లి ఆరోగ్యంతో ముడిపడి ఉంటుంది. పసుపు లేదా హల్దీ, సాధారణంగా ఉపయోగించే పాక మూలిక, గర్భధారణ సమయంలో మరియు గర్భధారణ సమయంలో అద్భుత మూలికగా నిరూపించబడుతుంది. ఈ కథనంలో, గర్భిణీ మరియు పాలిచ్చే మహిళలకు పసుపు వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాల గురించి మీరు తెలుసుకోవచ్చు. ఒకే కాన్పులో కవలలా? ఆనందంతో పాటు సవాళ్లు కూడా డబుల్ గర్భిణీ స్త్రీలకు పసుపు ప్రయోజనాలు గర్భధారణ మధుమేహం ప్రమాదాన్ని తగ్గిస్తుంది గర్భధారణ సమయంలో హార్మోన్లు, జీవక్రియ మరియు సైటోకిన్‌లలో డైనమిక్ మార్పులు ఇన్సులిన్ నిరోధకత అభివృద్ధికి దారితీస్తాయి. తల్లి మరియు బిడ్డ ఇద్దరిపై స్వల్ప మరియు దీర్ఘకాలిక ప్రభావాలతో గర్భధారణ మధుమేహాన్ని నియంత్రిస్తుంది. ఒక అధ్యయనం ప్రకారం, 100 ఎణ/ఎణ కర్కుమిన్ గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుంది మరియు 20 రోజుల్లో ఆక్సీకరణ ఒత్తిడిని మెరుగుపరుస్తుంది. ఇది గర్భిణీ స్త్రీలు మరియు పిండంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది.

# ఒకే కాన్పులో కవలలా? ఆనందంతో పాటు సవాళ్లు కూడా డబుల్

గర్భధారణ, ప్రసవం.. అందరి దంపతులకూ ఓ సవాలు. ఓ కొత్త రూపం మన ఇంట్లోకి రాబోతుందంటే.. ఆనందపడకుండా ఉండలేము. అందులోనూ కవలలు రాబోతున్నట్లు తెలిస్తే ఆ సందడే వేరు. మొదటి సారే.. కవల పిల్లలు కల్గబోతున్నారని తెలిస్తే వారి తల్లిదండ్రులు ఫుల్ ఖుషీ అవుతారు. డబుల్ బొనాంజాగా ఫీలైపోతూ.. సంబురాలు చేసుకుంటారు. కవల పిల్లలు కల్గడం వల్ల ఉండే లాభాలతో పాటు కొన్ని నష్టాలు కూడా ఉంటాయి. అయితే అవేంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం. గర్భిణీ మరియు పాలిచ్చే స్త్రీలకు పసుపు మంచిదా? అధ్యయనం ఏం చెబుతుందో తెలుసా? 1. రెట్టింపు ఆనందం మహిళ గర్భం దాల్చిందని తెలిసిన తర్వాత పొట్టలో ఇద్దరు ఉన్నారని తెలిస్తే ఆ జంట ఆనందానికి అవధులు లేకుండా పోతుంది. అదే సమయంలో వారు కాస్త టెన్షన్ కూడా పడతారు. అయినప్పటికీ చాలా ఆనందంగా ఉంటారు. కవలల మధ్య బంధం చాలా ప్రత్యేకమైనది. 2. కవలలు పెరుగుతుంటే డబుల్ సంతోషం కవలలు పెరుగుతుంటే చూసేందుకు రెండు కళ్లూ చాలవు. వారిద్దరూ ఒకేసారి మైలు రాళ్లను చేరుకుంటారు. పిల్లలిద్దరూ ఒకరినొకరు కౌగిలించుకున్నప్పుడు లేదా ఆడుకున్నప్పుడు ఆ తల్లిదండ్రులు చాలా సంతోషిస్తుంటారు. 3. తల్లిదండ్రులకు డబుల్ అనుభవం కవలు ఉన్న తల్లిదండ్రులకు రెట్టింపు ఆనందంతో పాటు డబుల్ అనుభవం వస్తుంది. వారు బిడ్డలిద్దరితోనూ వ్యక్తిగతంగా చాలా దగ్గరగా ఉంటారు. బిడ్డ వ్యక్తిత్వాన్ని జాగ్రత్తగా చూసుకుంటూ పెంచుకుంటారు. కవలల చిలిపి చేష్టలు, అల్లరి పనులు, ఆటలు చూస్తూ హ్యాపీగా ఉంటారు. వారు చేసే పనులను, తమ అనభవాలను బంధువులతో, కుటుంబ సభ్యులతో పంచుకుంటారు. 4. ద్వంద్వ సంతానంలో సవాళ్లు డ్యూయల్ పేరెంటింగ్ ఎల్లప్పుడూ ప్రమాదకరమైన అంశంగా పరిగణించబడుతుంది. కవలలను మోస్తున్న తల్లి నెలలు నిండకముందే ప్రసవించే అవకాశం ఉంటుంది. లేదా పిల్లలు తక్కువ బరువుతో పుట్టే సూచనలు ఎక్కువే. కాబట్టి పుట్టబోయే పిల్లలతో పాటు తల్లులకు పలు రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. 5. ప్రెగ్నెన్సీలో ఇబ్బందులు తల్లి కడుపులో కవలలు ఉంటే గర్భిణీ స్త్రీ చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. తరచుగా మైకం, వికారం, అసౌకర్యంతో ఇబ్బంది పడుతుంటుంది. అలాగే పిల్లలు పుట్టిన తర్వాత స్త్రీ తన రోజువారీ విధులను నిర్వహించలేకపోతుంది. వారిని పెంచడంల కూడా అనేక సమస్యలను ఎదుర్కుంటుంది. 6. డబుల్ పనులు కవలలు పుట్టిన తర్వాతే సవాళ్లు ఎక్కువవుతాయి. ఆ కవలలను పెంచేటప్పుడు, బెర్టోన్ బరువు రెట్టింపు అవుతుంది. కవలలకు భోజనం పెట్టడం, స్నానం చేయించడం, మలమూత్రాలు పోయినప్పుడల్లా శుభ్రం చేయడం, నిద్ర పుచ్చడం వంటి సవాలక్ష పనులు ఉంటాయి. ఒంటరి తల్లి కవలలను పెంచలేదు. ఈమెకు భర్త లేదా కుటుంబ సభ్యుల సాయం కచ్చితంగా కావాల్సిందే. 7. కవలలను పెంచడంలో సవాళ్లు కవలలు పెరిగేకొద్దీ వారి తల్లిదండ్రులు అనేక సవాళ్లను ఎదుర్కొంటారు.




# మరో బాలీవుడ్ స్టార్ గ్లోబల్ స్టార్ అవ్వబోతున్నాడా?



బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా హాలీవుడ్ లో వచ్చిన ఆఫర్ల ను సద్వినియోగం చేసుకుని సక్సెస్ అయ్యింది. చిన్న పాత్రలు.. పెద్ద సినిమాలు అనే ఆలోచన లేకుండా వచ్చిన ప్రతి ఒక్క అవకాశం ను కూడా ప్రియాంక చోప్రా సద్వినియోగం చేసుకుంది. సినిమాలు మరియు సిరీస్ లతో గ్లోబల్ స్టార్ అంటూ ప్రియాంక చోప్రా ప్రస్తుతం పిలిపించుకుంటుంది.హాలీవుడ్ లో మన ఇండియన్ స్టార్స్ ను పట్టించుకోరు... మన ఇండియన్ సినిమా స్టార్స్ ఇండియా బయట పనికి రారు అంటూ విమర్శలు ఉన్న నేపథ్యంలో ప్రియాంక చోప్రా హాలీవుడ్ సందడి అందరికి కూడా చెంపపెట్టు అన్నట్లుగా సమాధానం ఇవ్వడం జరిగింది. ఇప్పుడు మరోసారి ఇండియన్ స్టార్ హాలీవుడ్ దృష్టిని ఆకర్షించడం జరిగింది.బాలీవుడ్ యంగ్ స్టార్ రణవీర్ సింగ్ ఒక వైపు హిందీ లో వరుసగా సినిమాలు చేస్తూ ఉన్నాడు. ఈ సమయంలోనే హాలీవుడ్ సినిమాలో నటించేందుకు గాను ఓకే చెప్పాడు అంటూ వార్తలు వస్తున్నాయి. బాలీవుడ్ మీడియా కథనాల ద్వారా తెలుస్తున్న విషయం ప్రకారం ప్రముఖ హాలీవుడ్ ప్రొడక్షన్ ఏజెన్సీ అయిన విలియం మోరీస్ ఎండివోర్ తో రణవీర్ సింగ్ ఒప్పందం చేసుకున్నాడట.పారితోషికంతో పాటు డేట్ల విషయంలో కూడా ఒప్పందం జరిగిందని... త్వరలోనే ప్రాజెక్ట్ కు సంబంధించిన వివరాలను కూడా బయటకు వెళ్లడించే అవకాశాలు ఉన్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం హిందీ లో వరుస సినిమా లతో రణవీర్ సింగ్ దూసుకు పోతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం కరణ్ జోహార్ దర్శకత్వంలో రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ సినిమాలో నటిస్తున్నాడు. జూలై 28న ఆ సినిమా విడుదల అవ్వబోతుంది. మరో రెండు హిందీ సినిమాలు కూడా లైన్ లో ఉన్నాయి.

# ప్రభాస్ కొత్త ఫామ్ హౌస్ గురించి షాకింగ్ విషయాలు



టాలీవుడ్ తో పాటు అన్ని భాషల సినిమాల యొక్క స్టార్ హీరోల్లో ఎక్కువ శాతం మంది విలాసవంతమైన ఫామ్ హౌస్ లను కలిగి ఉంటారు. కథ చర్చలు మొదలుకుని షూటింగ్ గ్యాప్ సమయంలో విశ్రాంతి తీసుకోవడం కోసం ఫామ్ హౌస్ ను వినియోగిస్తూ ఉంటారు. పార్టీలకు మరియు ఇతర కార్యక్రమాలకు హీరోల ఫామ్ హౌస్ లు ఉంటాయి అనే విషయం తెల్సిందే.చాలా మంది హీరోల కు ఉన్నట్లుగానే ప్రభాస్ కి కూడా రాయదుర్గంలో ఫామ్ హౌస్ ఉండేది. ఒకప్పుడు సిటీకి దూరంగా రాయదుర్గం ఉండేది. సిటీ వాతావరణంకు దూరంగా ప్రభాస్ రాయదుర్గం ఫామ్ హౌస్ ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం సిటీ మధ్యలోకి రాయదుర్గం వచ్చేసింది. దాంతో ప్రభాస్ యొక్క గెస్ట్ హౌస్ ప్రశాంత వాతావరణం మిస్ అయ్యింది.ప్రభాస్ అందుకే కొత్త ఫామ్ హౌస్ నిర్మాణం మొదలు పెట్టించారట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ప్రభాస్ సిటీ కి దూరంగా దాదాపుగా అయిదు ఎకరాల భూమి ని కొనుగోలు చేయడం జరిగిందట. సిటీ కి దూరంగా ఉండటంతో పాటు అయిదు ఎకరాల్లో కొండ పైకి ఎక్కి చూస్తే మొత్తం హైదరాబాద్ కనిపించే విధంగా ఉంటుందట.ప్రస్తుతం అక్కడ అత్యంత ఖరీదైన ఫామ్ హౌస్ ను ప్రభాస్ నిర్మాణం చేయిస్తున్నాడట. భారీ ఎత్తున ఆ ఫామ్ హౌస్ నిర్మాణం కు ప్రభాస్ ఖర్చు చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ప్రభాస్ వరుస సినిమాల కు కమిట్ అవుతున్నాడు. ప్రతి సినిమాకి కూడా వంద కోట్ల కు పైగానే పారితోషికం తీసుకుంటున్నాడు. దాంతో ఆయన ఫామ్ హౌస్ కి ఎంతగా ఖర్చు చేస్తున్నాడో అర్థం చేసుకోవచ్చు.ఇక ప్రభాస్ సినిమాల విషయానికి వస్తే ఈ నెలలోనే ఆదిపురుష్ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మరో రెండు వారాల్లో సినిమా విడుదల అవ్వబోతుంది. ఇక ఇదే ఏడాది లో సలార్ సినిమా ను కూడా ప్రశాంత్ నీల్ తీసుకు వచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాడు. ఈ రెండు సినిమాలతో ప్రభాస్ 2023 లో బిగ్గెస్ట్ సినిమాల హీరో గా నిలవడం ఖాయం.ఆ రెండు కాకుండా ప్రాజెక్ట్ కే మరియు మారుతి దర్శకత్వంలో ఒక సినిమాను కూడా ప్రభాస్ చేస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఆ రెండు సినిమాలు కాకుండా స్పిరిట్ సినిమా తో పాటు సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వంలో కూడా ఒక భారీ యాక్షన్ సినిమా ను ప్రభాస్ చేయబోతున్నాడట. ప్రభాస్ మరో వైపు హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమాను చేసేందుకు గాను ఓకే చెప్పాడని తెలుస్తోంది.

# యష్ చోప్రా ఇంటి పక్కనే 190కోట్ల భవంతి.. ఈవిడకు అంత సీనుందా?

2013లో 'ది సింగ్ సాబ్ ది గ్రేట్' (సన్నీడియోల్ హీరో) అనే సినిమా తో కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన ఊర్వశి రౌతేలా చాలా తక్కువ కాలంలోనే ముంబై వెర్సోవా లాంటి ఖరీదైన ప్రాంతంలో సొంత ఇల్లు కొనుక్కుందని వార్తలు వచ్చాయి. ఇండస్ట్రీ టాప్ మోడల్ గా నటిగా భారీ ఆదాయం ఆర్జిస్తోందని అప్పట్లో కథనాలొచ్చాయి. కాలక్రమంలో ఊర్వశి కేవలం హిందీ పరిశ్రమలోనే కాకుండా దక్షిణాదినా ఐటమ్ నంబర్లు అతిథి పాత్రలు చేస్తూ ఫేమస్ అవుతోంది. అయితే ఎంత చేసినా ఊర్వశి ఈ పదేళ్లలోనే ఏకంగా 200 కోట్ల ఆస్తులు సంపాదించిందా? 190 కోట్లు పెట్టి ఒక కొత్త ఇంటిని కొనుగోలు చేసిందా? అది కూడా యష్ రాజ్ ఫిలింస్ అధినేత యష్ చోప్రా ఇంటి పక్కనే ఈ బంగ్లా ఉందా? అంటూ అంతా ఆశ్చర్యపోతున్నారు.తాజాగా ఊర్వశి రౌతేలా కొత్త నివాసం హెడ్ లైన్స్ లో హాట్ టాపిగ్గా మారింది. ఈ హాట్ బ్యూటీ ఇప్పుడు ముంబై లోని దివంగత చిత్రనిర్మాత యష్ చోప్రా ఇంటి పక్కన ఉన్న అద్భుతమైన బంగ్లా లోకి మారారు. నాలుగు-అంతస్తుల విలాసవంతమైన బంగ్లాలో రాకుమారి వైబ్స్ తో వెలిగిపోతోందంటూ ప్రచారం సాగుతోంది.అత్యంత విలాసవంతమైన ఈ ఇంట్లోనే సువిశాలమైన గార్డెన్ - వ్యక్తిగత వ్యాయామశాల - అసాధారణమైన ఇంటీరియర్స్ తో పాటు యష్ చోప్రా పెరడు ను ఆనుకుని ఊర్వశికి భారీ పెరడు ఉందని టాక్ వినిపిస్తోంది. ఊర్వశి బంగ్లా సౌకర్యం-శైలి పరంగా ఎంతో మనోహరమైనది. అంతకుమించి ఎలాంటి డిస్ట్రబెన్సెస్ కి ఆస్కారం లేకుండా గోప్యత కు స్వర్గధామంగా ఈ ఇల్లు ఉంటుందట. ఈ ఇంటి కోసం ఊర్వశి ఏకంగా రూ. 190 అఖీ ఖర్చు చేసిందని ప్రచారం సాగుతోంది. నటి ఈ ఐదారేళ్ల లోనే అంతో ఇంతో గుర్తింపు తెచ్చుకున్న నటి ఏకంగా 200 కోట్ల ఆస్తులు పోగేసిందా? అంటూ ఒక సెక్షన్ క్రిటిక్స్ సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కేవలం పదేళ్లలో ఇన్ని వందల కోట్లు సంపాదించేంతటి భారీ అవకాశాలు కూడా ఊర్వశి ఖాతాలో లేవు.గ్రేట్ గ్రాండ్ మస్తీ లాంటి ఆరంగేట్ర విజయాలు తప్ప బ్లాక్ బస్టర్ అంటూ చెప్పుకోదగ్గ సినిమాలు కూడా ఊర్వశి చేయలేదు. ఇటీవల టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చినా ఐటమ్ నంబర్లు మినహా స్ట్రెయిట్ గా కథానాయికగా అవకాశాలేవీ లేవు.

# నోట్లో బీడీ పెడితే హిట్టేనా?



టాలీవుడ్ లో పక్కా మాస్ కమర్షియల్ జోనర్ లో వచ్చిన సినిమాలలో చాలా వరకు హిట్ అయ్యాయి. 90వ దశకంలో అయితే మెగాస్టార్ చిరంజీవి నాగార్జున వెంకటేష్ బాలకృష్ణ తో పాటు చాలా మంది ఎక్కువగా విలేజ్ బ్యాక్ డ్రాప్ మాస్ కథలనే ఎంపిక చేసుకొని మూవీస్ చేసేవారు. వీటిలో హిట్ బొమ్మలే ఎక్కువ. పక్కా మాస్ హీరో పాత్రలో మన స్టార్స్ కనిపిస్తే ఫ్యాన్స్ విజిల్స్ వేసేవారు. మాస్ హీరో అంటే అప్పట్లో నోట్లో బీడీ అనేది కామన్. బీడీ అనేది కామన్ మెన్ సిగరెట్. మాస్ ఎలివేషన్ కి కేరాఫ్ అడ్రస్ గా ఈ బీసీని గతంలో సినిమాలలో రిప్రజెంట్ చేసేవారు. ఇప్పటికి దానికి అదే బ్రాండ్ ఉంది. సిగరెట్ కాల్చితే స్టైల్ బీడీ కాల్చితే మాస్ అనే ఇమేజ్ టాలీవుడ్ లో ఉంది. అందుకే దర్శకులు హీరోల ఎలివేషన్ కోసం వారి నోట్లో బీడీని కచ్చితంగా పెట్టేవారు.రీసెంట్ గా పుష్ప మూవీలో అల్లు అర్జున్ బీడీ కాల్చిన సీన్ ఉంటుంది. అలాగే రంగస్థలంలో కూడా రామ్ చరణ్ బీడీ కాల్చిన ఎపిసోడ్ ఉంటుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా ఓ మూవీ సాంగ్ లో బీడీ నోట్లో పెట్టుకుంటాడు.ఇక మెగాస్టార్ చిరంజీవి అయితే బీడీకి తన సినిమాలతో ప్రత్యేకమైన మాస్ బ్రాండ్ క్రియేట్ చేసారని చెప్పాలి. ఇలా నోట్లో బీడీ పెట్టుకున్న చాలా సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ అయ్యాయి.దీంతో ఇప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు గుంటూరు కారం కూడా బ్లాక్ బస్టర్ పక్కా అని అభిమానులు లెక్కలు వేస్తున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబుని కంప్లీట్ మాస్ రోల్ లో చూడాలని ఫ్యాన్స్ చాలా కాలం నుంచి వెయిట్ చేస్తున్నారు. పోకిరి తర్వాత అంతగా మాస్ ఆడియన్స్ ని రీచ్ అయిన క్యారెక్టర్స్ మహేష్ బాబు నుంచి పడలేదు. మరల ఈ గుంటూరు కారంతో త్రివిక్రమ్ మహేష్ ని ఫ్యాన్స్ కోరుకునే విధంగా రిప్రజెంట్ చేస్తున్నారు.ఇక ఈ మూవీలో పూజా హెగ్డే శ్రీలీల హీరోయిన్స్ గా నటిస్తున్నారు. కథ మొత్తం పల్నాడు బ్యాక్ డ్రాప్ లో జరుగుతుందని తెలుస్తోంది. అలాగే మహేష్ బాబు కూడా పల్నాడు స్లాంగ్ లోనే డైలాగ్స్ తో ఇరగదీస్తాడని అంచనా వేస్తున్నారు. సినిమాలో ఫన్ కూడా కావాల్సినంత ఉంటుందని టాక్ వినిపిస్తోంది.

# పవన్ కళ్యాణ్ తో తేజ.. అలా క్యాన్సిల్!

ప్రస్తుతం ఉన్న స్టార్ హీరోల లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సినిమా చేయాలని ప్రతి డైరెక్టర్ కి ఉంటుంది. అయితే ఆ అవకాశం కొంతమందికి మాత్రమే వస్తుంది. త్రివిక్రమ్ శ్రీనివాస్ పవన్ కళ్యాణ్ తో మూడు సినిమాలు చేశారు. హరీష్ శంకర్ ఇప్పుడు రెండో సినిమా చేస్తున్నాడు. అలాగే పూరి జగన్నాథ్ భద్రి తర్వాత చాలా కాలానికి కెమెరామెన్ గంగతో రాంబాబు చేశాడు. కొంత మందికి ఒకసారి మాత్రమే ఛాన్స్ వచ్చింది.అయితే కొంత మంది దర్శకుల కి అవకాశం వచ్చినట్లే వచ్చి చేజారిపోయింది. అందులో సంపత్ నంది ఈ జెనరేషన్ లో ఉంటాడు. అలాగే డైరెక్టర్ తేజ కి కూడా అలాంటి ఛాన్స్ వచ్చి మిస్ అయ్యిందంట. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాలు పంచుకున్నారు. ప్రస్తుతం తేజ అభిరామ్ దగ్గుబాటి తో అహింస అనే సినిమా చేశారు. ఈ మూవీజూన్ 2న రిలీజ్ అవుతోంది. మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఇంటరెస్టింగ్ విషయాలని పంచుకున్నారు.జయం సినిమా తర్వాత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కోసం ఒక కథ సిద్ధం చేసుకొని చెప్పడం కూడా జరిగిందంట. అయితే కథలో వయొలెన్స్ ఎక్కువగా ఉండటంతో పవన్ కళ్యాణ్ తిరస్కరించారంట. అయితే ఆ కథని పవన్ కళ్యాణ్ ని దృష్టిలో ఉంచుకొని రాసుకోవడంతో మరల వేరొక హీరో తో తేజ ట్రై చేయలేదంట. అలా వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా చర్చల దశలోనే ఆగిపోయినదంట.తరువాత తేజ సూపర్ స్టార్ మహేష్ బాబు తో నిజం మూవీ చేశారు. ఈ సినిమా నటుడిగా మహేష్ బాబు ఇమేజ్ పెంచిన కూడా కమర్షియల్ సక్సెస్ అందుకోలేదు.



# మరోసారి ప్రగ్యా పరువాల విందు.. పర్ఫెక్ట్ గ్లామర్



టాలీవుడ్ హాట్ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న అందాల భామ ప్రగ్యా జైశ్వాల్. చేసిన సినిమాలు తక్కువే అయిన ఎక్కువగా ఈ బ్యూటీ గ్లామర్ రోల్స్ లోనే కనిపించింది. కెరియర్ ఆరంభంలో కంచె సినిమా ఆమెకి నటిగా గుర్తుండిపోయే సినిమా కాగా కమర్షియల్ సూపర్ సక్సెస్ అందుకున్న మూవీ అఖండ.వీటిలో మధ్యలో జయ జానకి నాయకా సినిమాలో తక్కువ నిడివి ఉన్న గ్లామర్ రోల్ లో కనిపించింది. ఇవి కాకుండా మిగిలిన సినిమాలు అన్ని కూడా ఆమె ఖాతాలో డిజాస్టర్స్ జాబితాలో ఉన్నవే. ఏవీ కూడా కమర్షియల్ గా ఆమె కెరియర్ కి ఉపయోగపడలేదు. అందుకే గ్లామర్ షో విషయంలో ఎలాంటి హద్దులు పెట్టుకోకపోయిన ఆశించిన స్థాయిలో సక్సెస్ ని మాత్రం టాలీవుడ్ లో ప్రగ్యా జైశ్వాల్ అందుకోలేదు.ఇదిలా ఉంటే ప్రతి ఏటా బాలీవుడ్ చిత్రాలకి ఇచ్చే ఐఫా అవార్డుల వేడుకలో సెలబ్రిటీలు అందరూ పార్టిసిపేట్ చేస్తారు. ముఖ్యంగా బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో ఉన్న అందాల భామలు అందరూ కూడా ఐఫా ఉత్సవంలో గ్రీన్ మ్యాట్ పై అదిరిపోయే కాస్ట్యూమ్స్ తో తళుకులీనుతూ ఉంటారు. అందాల భామల హాట్ షోలకి ఈ వేడుక బెస్ట్ ప్లేస్ అని చెప్పొచ్చు.ఐఫా వేడుకలకి వెళ్తే అందరి హీరోయిన్స్ గ్లామర్ షోకి ఒకే సారి చూసేయొచ్చు. అంతగా హాట్ బ్యూటీస్ అలరిస్తూ ఉంటారు. ఇక ఐఫా వేడుకలలో పాల్గొనే ఫోటోలని కూడా అందాల భామలు వారి ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేస్తూ ఫ్యాన్స్ కి కలర్ ఫుల్ విందు అందిస్తారు. ఈ వేడుకలో ఈ సారి ప్రగ్యా జైశ్వాల్ కూడా పార్టిసిపేట్ చేసింది.ఈ అమ్మడు రెడ్ కలర్ అవుట్ ఫిట్ తో ఐఫా సంబరాలలో హాట్ హాట్ నడుము అందాలతో కనువిందు చేసింది. అయితే హోటల్ కి వెళ్లి మార్చుకునేంత టైమ్ లేకపోవడం కారులోనే కాస్ట్యూమ్స్ మార్చేసి మ్యాకప్ వేసుకొని బోల్డ్ గా రెడీ అయిపోయింది.బ్లాక్ కలర్ మినీ స్కర్ట్ తో ఐఫా వేడుకకి వెళ్ళిన ప్రగ్యా జైశ్వాల్ కారులోనే కాస్ట్యూమ్స్ చేంజ్ చేసి ఐఫా కోసం సిద్ధం చేసుకున్న రెడ్ కలర్ హాట్ కాస్ట్యూమ్స్ లోకి మారిపోయింది. అక్కడి నుంచి నేరుగా గ్రీన్ కార్పెట్ పై హాట్ హాట్ ఫోటోల కి ఫోజులు ఇచ్చింది. ఇప్పుడు ఈ పిక్స్ ని అమ్మడు ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. అవి కాస్తా సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.



## సిపిఎం నాయకులు గృహనిర్బంధం




కర్నూలు, జూన్ 1విభారె న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా లోని పత్తికొండకు వస్తున్న సందర్భంగా సిపిఎం నాయకులను ముందస్తుగా గురువారం ఉదయం 7 గంటల నుండి సిపిఎం జిల్లా కార్యదర్శి నగర కార్యదర్శి వర్గ సభ్యులు అబ్దుల్ దేశాయ్ ఆవాజ్ నగర కార్యదర్శి ఎస్ .ఎన్ .డి .షరీఫ్ లను వన్ టౌన్ పోలీసులు గృహ నిర్బంధం చేశారు. మంత్రి పర్యటన ముగించుకొని వెళ్ళిపోయాడు అని తెలిసిన వెంటనే మధ్యాహ్నం 12 గంటలకు పోలీసులు అక్కడి నుండి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయ్ మాట్లాడుతూ భారత దేశంలో రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్రం హక్కు కూడా లేకుండా పాలక పార్టీలు వ్యవహరిస్తున్నాయని అన్నారు. జిల్లాకు ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంగా జిల్లాకు కావలసిన అభివృద్ధి పనులు, ప్రాజెక్టులు, నిరుద్యోగ సమస్య తదితర విషయాలను గురించి ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రాలను ఇచ్చుకోవడానికి కూడా అవకాశం లేకుండా ఈ ప్రభుత్వం నాయకులను ఎక్కడికక్కడ నిర్బంధించడం సరైంది కాదని ఆయన ప్రభుత్వానికి గుర్తు చేశారు.

## 57 ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మదాసికురువ సుంకన్న

విజయవాడలో ఎన్నుకున్న జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేష్ మోచి



కర్నూలు, జూన్ 1విభారె న్యూస్ : కర్నూలు:-57ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కర్నూలుకు చెందిన మదాసికురువ సుంకన్న ఎన్నికయ్యారు విజయవాడలో జరిగిన 57ఎస్సి ఉపకులాల హక్కుల పోరాట సమితి కార్యవర్గ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నట్లు జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేష్ మోచి తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు గత కొన్ని సంవత్సరాలుగా మదాసికురువ మదారికురువ ఎస్సీ ఉప కులాలలో భాగమైన మదాసి మాదారి కురువ హక్కుల కోసం సుంకన్న అనేక పోరాటాలు చేశారని వాటిని గుర్తించి ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నామని అన్నారు. ఈ సందర్భంగా మదాసికురువ సుంకన్న మాట్లాడుతూ గత 15సంవత్సరాలుగా ఎస్సీ ఉప కులాలలో భాగమైన మదాసి మదారి కురువల హక్కుల కోసం ఎన్నో కార్యక్రమాన్ని నిర్వహించామని రాష్ట్ర వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహించి ప్రస్తుత ప్రభుత్వంతో జీవో నెంబర్ 53ను విడుదల చేయించామని దీన్ని గుర్తించిన 57ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేష్ మోచి తమను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందని భవిష్యత్తులో ఎస్సీ ఉప కులాల హక్కుల కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మదాసికురువ సుంకన్నకు 57ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేష్ మోచి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాగరాజు,ఎర్రకోట మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప ను గృహ నిర్బంధం చేసిన పోలీసులు నిర్బందాలతో ఉద్యమాలు ఆపలేరు

కర్నూలు, జూన్ 1విభారె న్యూస్ : ముఖ్యమంత్రి పత్తికొండ వస్తున్న సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప ,టీ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరాజు,జిల్లా కార్యదర్శి వెంకటేష్ ను రామలింగాయపల్లి గ్రామంలో పోలీసులు గృహ నిర్బంధము చేశారు. ఈ సందర్భంగా టీ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి గిరిజన ఓట్లతో గద్దె నెక్కి గిరిజనులకు అన్యాయం జరిగే విధంగా గిరిజన జాబితాలోకి ఇతర కులాలను చేర్చే విధంగా అసెంబ్లీలో లో తీర్మానం చేసి గిరిజనులకు తీవ్రమైన అన్యాయం చేసిన వైసీపీ ప్రభుత్వనికి తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. గిరిజనులు నమ్మి 7 మంది ఎమ్మెల్యేలు వైసీపీ కి పగ్గం కడితే ఇదేనా గిరిజనులకు మీరు చేసే మంచి పని అని ఎద్దేవా చేశారు.ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని రద్దు చేయకపోతే రాబోవు రోజుల్లో వైసీపీ ప్రభుత్వనికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది.



# భారత మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపులు కు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ను వెంటనే అరెస్ట్ చేయాలి




ఎంపీ రెజ్లర్లను అవహేళన చేయడమంటే మహిళా లోకానికే అవమానం.

రెజ్లర్ల కు న్యాయం జరిగే వరకు వరుస ఆందోళనలు చేపడతాం.

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్

కర్నూలు, జూన్ 1విభారె న్యూస్ : దేశ రాజధాని ఢిల్లీలో మహిళ మల్ల యోధులు తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ ఆల్ ఇండియా రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు మరియు బీజేపీ ఎంపీ బ్రిడ్జ్ భూషణ్ శరణ్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప,నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ లు డిమాండ్ చేశారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ రామాంజనేయులు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు.ఈ ధర్నానుద్దేశించి వారు మాట్లాడుతూ గత 25 రోజుల నుండి జాతీయ రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా ప్రధాని నరేంద్ర మోడీ స్పందించకపోవడం బాధాకరమని అన్నారు.భారత దేశం లో మహిళలకు రక్షణ కల్పిస్తామని అనేక ప్రగల్భాలు పలుకుతూ, అధికారం లో ఉన్న బీజేపీ ప్రతినిధులే, అధికార మదంతో మహిళపై అత్యాచారాలకు, అఘాయిత్యాలకు,లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎంపీ రెజ్లర్లను లైంగికంగా వేధిస్తున్నాడని కేసు నమోదు చేయాలని ఢిల్లీ పోలీసులను కోరితే 7 రోజులైనా కేసు నమోదు చేయకుండా, ధర్నా చేస్తున్నారనే నెపంతో కేవలం రెజ్లర్ల పైన కేసు నమోదు చేయడానికి 7 గంటలే సమయం పట్టిందని, బీజేపీ ప్రతినిధులకు ఢిల్లీ పోలీసులు తొత్తులుగా వ్యవహరిస్తూ, పైగా రెజ్లర్ల పైన లాఠీ ఛార్జ్ లు చేయడం సిగ్గుచేటన్నారు. దేశంలో ఇలాంటి పరిణామాలు జరుగుతున్న నరేంద్రమోడీ స్పందించకపోవడం ఏమిటని? ప్రశ్నించారు. రోమ్ నగరం తగలబడిపోతుంటే నిరో చక్రవర్తి ఫిడెల్ వాయించాడు అనే చందంగా నరేంద్రమోడీ వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. భారత మహిళా రెజ్లర్ల కు ఇలా జరిగిందని కేంద్ర మహిళా మంత్రులను స్పందించరా? అని ప్రశ్నిస్తే అర్థం లేని సమాధానాలు చెప్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల అధినేత లు జగన్ మోహన్ రెడ్డి, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు స్పందించకపోవడం వెనక ఉన్న అంతర్యమేమిటని ? అన్నారు. పూర్తిగా బీజేపీ ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి మహిళా రెజ్లర్ల పైన లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లర్ల సంఘం అధ్యక్షులు,బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ను అరెస్టు చేసి,మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్, భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి రెహమాన్,నాయకులు రేణుక హోటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పురుషోత్తం, నాగేంద్ర, ఆటో వర్కర్స్ నగర నాయకులు రాము జయరామిరెడ్డి, హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు వెంకటేష్, శ్రీను , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ వివరాల కరపత్రం ఆవిష్కరించిన డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవికృష్ణ తదితరులు

## నంద్యాలలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలు

నంద్యాల ప్రతినిధి. జూన్ 01. వి బారే న్యూస్ :ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో జూన్ నెల 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు నాలుగు రోజులపాటు నంద్యాలలో రామకృష్ణ పిజి కళాశాల ఆవరణలో రాష్ట్రస్థాయి 19 సంవత్సరాల లోపు ఫిడే ర్యాంకింగ్ ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలు జరగనున్నాయి.ఈ సందర్భంగా రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో నంద్యాల జిల్లా చెస్ సంగం చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ టోర్నమెంట్ వివరాలు తెలియజేశారు.ఈ సందర్భంగా పోటీల వివరాలతో రూపొందించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు.నంద్యాల జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ , పాట్రన్ సుధాకర్, కార్యదర్శి రామసుబ్బారెడ్డి , మాట్లాడుతూ నంద్యాలలో నంద్యాల జిల్లా చెస్ సంఘం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో కర్నూలు జిల్లాలో భాగంగా ఉన్న నంద్యాల చెస్ సంఘం అనేక రాష్ట్రస్థాయి పోటీలు నంద్యాలలో నిర్వహించామని గుర్తు చేశారు. ఇప్పుడు నిర్వహిస్తున్న టోర్నమెంట్లో 50 వేల నగదు బహుమతులతో పాటు విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు అందిస్తామని, రాష్ట్రం నలుమూలల నుండి పోటీల్లో క్రీడాకారులు పాల్గొంటారని వివరించారు.నివాస వసతి రామకృష్ణ పి.జీ మహిళా హాస్టల్, శాంతినికేతన్ పాఠశాల భువన విజయం కళాశాల లో ఏర్పాటు చేశామని చెప్పారు. విజేతలకు అందించే పతకాలు లయన్స్ క్లబ్, ట్రోఫీలు రోటరీ క్లబ్ సౌజన్యంతో ఇస్తున్నామని తెలిపారు. పేర్లు నమోదు చేసుకోవడానికి చివరి తేదీని 31వ తేదీ నుండి 5వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని చెప్పారు. వివరాల కోసం చేయవలసిన ఫోన్ నెంబర్: 9010451585

# చర్మకారుల బతుకు భద్రత కోసం ఉద్యమిద్దాం రండి. - ఎపిసివియస్ పిలుపు.



ఎమ్మిగనూరు జూన్ 1 విభారె న్యూస్.మానవ సమాజం లో అనాగరిక వ్యవస్థ నుండి నాగరిక వ్యవస్థ వైపు అడుగులు ప్రారంభమైన తొలి నాళ్ళ లోనే ఛండాలురుగా ముద్రవేసి, సచ్చిన శవాలను ఈడ్చి పడేసే అదమ స్థాయి వృత్తి లోకి దళితులు నెట్టి వేయబడ్డారని ఆంధ్రప్రదేశ్ చర్మకార వృత్తిదారుల సంఘం ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కే భాస్కర్, సుమాల ఆంథోని, కోశాధికారి సి రాయప్ప, ఉపాధ్యక్షులు సుమాల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పట్టణం లోని శివసర్కిల్ ఎస్ బి ఐ ఏటియం పైన ఉన్న కెవిపియస్ కార్యాలయం లో వారు జూన్ 24న ఎమ్మిగనూరు పట్టణం లో జరిగే చర్మకార వృత్తిదారుల సంఘం జిల్లా ప్రథమ మహాసభ కరపత్రాలను విడుదల చేశారు.ఈసందర్బంగా వారు మాట్లాడుతూ వివిధ రోడ్ల సర్కిళ్ల వద్ద వృత్తి నిర్వహిస్తున్న చర్మకారులు, వృత్తి జరగక ఒకవైపు, మునిసిపల్ మరియు పోలీస్ వేధింపులతో మరో వైపు అనేకరకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్మికుల్లో నైపుణ్యతను పెంచి, నిరంతర వృత్తిని కల్పించే లెదర్ పార్క్ ఎమ్మిగనూరు పట్టణం లో ఉన్నదాన్ని మూత వేశారన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న చర్మకారుల సమస్యలన్నింటిని చర్చించి, భవిష్యత్ భరోసాకోసం ఉద్యమించేందుకై జూన్ 24న ఎమ్మిగనూరు పట్టణం లో చర్మకారుల జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నామని, మహాసభల జయప్రధానికి అందరూ సహకరించాలని వారు కోరారు. కరపత్ర విడుదల కార్యక్రమం లో నాయకులు కలుగొట్ల రాజా రమేష్, గుడికల్ ఆనంద్, ఈరన్న గౌడ్,రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహిళల లైంగికంగా వేధింపుల నిరోధక కమిటీ సభ్యురాలుగా రాయలసీమ శకుంతల నియామకం



కర్నూల్ ప్రతినిధి . జూన్ 1 విభారే న్యూస్ మహిళలపై జరిగే లైంగిక వేధింపులను నిరోధించేందుకు వారికీ అండగా ఉండి మహిళలకు ధైర్యం ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన లైంగిక వేధింపుల నిరోధక కమిటీని ఏర్పాటు చేసిన, ఆ కమిటీలో రాయల సీమ మహిళా సంఘ్(ఔఊా) వ్యవస్థాపక అధ్యక్షురాలు సంఘసంస్కర్త గౌరవనీయులు రాయలసీమ శకుంతలను కమిటీ సభ్యురాలిగా అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ పోస్టాస్టర్ జనరల్ అనురాధ ఓ ప్రకటనలో తెలిపారు. నూతనంగా ఏర్పడిన ఈ కమిటీ విధులు నిర్వహిస్తున్నది.మహిళలపై జరిగే లైంగిక వేధింపుల పట్ల ఫిర్యాదు అందుకొని బాధితురాలికి న్యాయం జరిగేలా బాధితురాలుగా అండగా ఉంటుంది. నూతనంగా ఎన్నికైన రాయలసీమ శకుంతల మాట్లాడుతూ రాయలసీమ మహిళా సంఘ్ పేరుతో రాయలసీమ జిల్లాలో పిల్లల సంక్షేమం పట్ల మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు, ర్యాగింగ్ లపై ఎన్నో అవగాహన, శిక్షణ తరగతులను నిర్వహించామని దీనిని గుర్తించిన పోస్టల్ శాఖ నన్ను సభ్యులుగా నియమించడం శుభ పరిణామం అన్నారు తను సభ్యురాలుగా పోస్టల్ శాఖకు డైరెక్టర్ పోస్టర్ పోస్ట్ మాస్టర్ జనరల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కర్నూలు నుండి గుల్బర్గా కు బస్సు సౌకర్యం.



కర్నూలు జూన్ 1 విభారె న్యూస్.గుల్బర్గాలో ఖ్వాజా బందే నవాజ్ ఉరుసు సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ కర్నూలు - 2 డిపో నుండి 04.06.2023 వ తేదీన రాత్రి గం.9.00 లకు కర్నూలు బస్టాండ్ నుండి బస్సు బయలుదేరి 05.06.2023 వ తేదీన ఉదయం గం.5.00 లకు అలంద్ దర్గా దర్శన అనంతరం గుల్బర్గా చేరుకొనును. గుల్బర్గా నుండి 07.06.2023 వ తేదీ ఉదయం గం.5.00 లకు బస్సు బయలుదేరి మధ్యాహ్నం గం.1.00 లకు కర్నూలు చేరుకొనును. సర్వీస్ నెం: 93629, ఎక్స్ప్రెస్. రాను పోను ఛార్జీలు పెద్దలకు రు.2,200 లు, పిల్లలకు రు.1,500లు. ప్రయాణికుల సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 7382871131,9959225794. రిజర్వేషన్ కొరకు: www.apsrtconline.in.గుల్బర్గాకు వెళ్ళు యాత్రికులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొనగలరని 2 డిపో మేనేజరు సర్దార్ హుస్సేన్ పత్రికల ద్వారా తెలియజేశారు.



ఆళ్ళగడ్డ విభారె న్యూస్ :-స్వామి వివేకానంద విశ్వమానవ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల సంస్కరణ శిక్షణ తరగతులు ముగింపు వేడుకలను ఆవుల పుల్లారెడ్డి సేవాసమితి ఆవరణంలో నిర్వహించడం జరిగింది.ఈ ముగింపు వేడుకలకు విశిష్ట అతిథులుగా ఆవుల పుల్లారెడ్డి సేవ సమితి అధ్యక్షులు అయినటువంటి ఆవుల భాస్కర్ రెడ్డి మరియు సంస్థ గౌరవ అధ్యక్షురాలు లత రెడ్డి పాల్గొన్నారు. ఆవుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు,క్రమశిక్షణ చాలా అవసరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో వివేకానంద సేవ సమితి అధ్యక్షులు శివ ప్రసాద్,శిక్షణ ఉపాధ్యాయులు సంస్థ శ్రీనివాస రెడ్డి సభ్యులు వర్ధనచారి,చిరంజీవి,బ్రహ్మయ్య,ఈశ్వర్, మహమ్మద్ హుస్సేన్,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశానికి వచ్చిన మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి

సిరివెళ్ల: వెంకటాపురం)మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ దేశి రెడ్డి రమణారెడ్డి నూతన గృహాన్ని మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయనకు దేశి రెడ్డి రమణారెడ్డి కుటుంబ సభ్యులు బాణాసంచా కాలుస్తూ ఆహ్వానం పలికారు. అనంతరం గంగులను పూల మాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైయస్సార్ నాయకులు కందుల ప్రసాద్ రెడ్డి, మండల వైయస్సార్ నాయకులు ఇందూరి ప్రతాపరెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ శనగ రమణారెడ్డి శనగ సుబ్బారెడ్డి శనిగా శిషింద్రా రెడ్డి , మాజీ ఉప సర్పంచ్ పి తిరుపతిరెడ్డి వాలంటీర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓర్వకల్లు విమానాశ్రయంలో సీఎం జగన్ ను కలిసిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే

కర్నూలు జూన్ 1 విభారె న్యూస్.రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం లో వైయస్సార్ రైతు భరోసా కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా ఓర్వకల్లు విమానాశ్రయంలో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి,వారి తనయుడు సీఎంకు పుష్పగుచ్చం ఇచ్చి మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు పూర్తి అయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190